RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక


Website: prajabalam.in

26 ఫిబ్రవరి 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:229



# ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ





**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి 25, బయో ఏషియా సమ్మిట్ హైదరాబాద్ ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని, హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా దేశ విదేశాలను బయో ఏషియా ఆకర్షిస్తుందన్నారు. బయో ఏషియా-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో దిగ్గజ ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నాయి. ఇక్కడి నుంచి పని చేస్తున్నాయి. కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇప్పటివరకూ ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నాం. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశాం. మొదటి నుంచి పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాల నే దార్శనికతతో మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తాము ఇంతకాలం ఉన్నత విద్యపై దృష్టి పెట్టామన్నారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆయా రంగాల్లో నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశామన్నారు. అందుకు తగ్గట్టుగానే జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ఏడాది లైఫ్ సైన్సెస్ సెక్టార్‌లో దాదాపు రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించామన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా హైదరాబాద్‌ను నెలకొల్పుతామన్నారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు. జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించిందన్నారు. ఈ వేదికపై మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నామని తెలిపారు. గడిచిన 25 ఏళ్లగా హైదరాబాద్ ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుందన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ంఎ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. దేశంలో హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించిందన్నారు. దేశంలో అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు సాగుతున్నాయని, 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నామన్నారుకోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ రెండింటిని రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తామన్నారు. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు. రాబోయే 10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ంఎ సిటీ తో పాటు మరెన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. ఇక్కడ దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో తెస్తున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. కోర్ సిటీ బయట హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్ ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రపంచం వ్యాప్తంగా పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఔటర్ రింగ్ రోడ్డు.. రీజనల్ రింగ్ రోడ్డులను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. వీటికి ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం కనుక ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్ కు అనుసంధానానికి ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా ఏర్పాటు చేస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచానికి చిరునామాగా హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. అమ్జెన్ సంస్థ నిన్ననే హైదరాబాద్ లో తమ కార్యకలాపాలను విస్తరించింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణంతో పాటు అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా తెలంగాణ ప్రభుత్వం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. పల రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. గత ఏడాది లైఫ్ సైన్సెస్ రంగంలో 40,000 కోట్ల పైగా పెట్టుబడులు వచ్చాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా విలేజీలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు రానున్నాయి.

**గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధి**

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్ అండ్ జన్యు చికిత్సను ప్రారంభించింది. గత 25 ఏళ్లలో హైదరాబాద్ ఐటీ, ఫార్మా తయారీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుంది. గత ఏడాది ంఎ హెల్త్‌కేర్ సమ్మిట్ నిర్వహించాము. హాజరైన వారికి అభినందనలు. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌కు అభినందనలు' తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.

## శివరాత్రి నుంచి అందుబాటులోకి అంబర్ పేట ఫ్లైఓవర్

వార్తా 2 లో



## తెలంగాణ కొత్త రేషన్ కార్డులు

### మార్చి 1 ఒక్క రోజే లక్ష రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ -ట్వీట్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

వార్తా 2 లో



ప్రజాబలం

26 ఫిబ్రవరి 2025 బుధవారం

# 'ఉచితా'ల మీద ఆగని రగడ

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ కోర్టులో విచారణ సందర్భంగా ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలపై వ్యాఖ్యానించారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పోటీపడి ఉచితాలు వాగ్దానం చేస్తున్నాయని, అది మంచి పద్ధతి కాదని, ఉచితాలను పంచి పెట్టటం వలన ప్రజలు పని చేయటం మానేస్తున్నారని, వుచితాలు పంచటం ద్వారా మనం పరాన్న భుక్కు వర్గాన్ని తయారు చేస్తున్నామా? అని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టటంతో ప్రజలు వుచితాల పైనే ఆధారపడుతున్నారని, పని చేయటానికి యిష్టపడటం లేదని, పని చేయకుండా వుచిత రేషన్ పొందుతున్నారని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఆ కేసుకు సంబంధించి వచ్చిన సీనియర్ లాయర్ – ప్రశాంతి భూషన్– కలుగజేసుకొని చాలా మంది గ్రామాల నుంచి పట్టణాలకు వస్తున్నది, సరైన పని దొరక్కపోవటం వల్లనే, కదా! అని అన్నారనుకోండి. ఒక్క జస్టిస్ గవాయ్ మాత్రమే కాదు. దేశంలోని సంపన్న వర్గాలన్నీ కలిసి పేదల మీద కత్తి కట్టాయి. ఉచితాల రద్దు కొరకు, పని గంటల పెంపు కొరకు పెద్ద యెత్తున ప్రచారం చేస్తున్నాయి. కార్పొరేట్ మీడియా వారికి వూడిగం చేస్తూ వుంది. మనదేశాన్ని ప్రపంచంలో నంబరు వన్‌గా తయారు చేయటానికే యిదంతా, అని అంటున్నారు. అంతిమ పరిశీలనలో యిదంతా వారి స్వార్థం కొరకేనని, దేశ ప్రయోజనం యిందులో యిసుమంతయినా లేదని తేలుతుంది. జస్టిస్ గవాయ్, తాను వ్యవసాయ కుటుంబాన్నుండి వచ్చినంత మాత్రాన తనకు వ్యవసాయం గురించి అంతా అర్థమౌతుందా? ఏది అర్థం కావాలన్నా, ముందు దాన్ని గురించి అధ్యయనం చేయాలి. వారు అధ్యయనం చేశారా? వారు చేశారో, చెయ్యలేదో నాకు తెలియదు. నేను కూడా వ్యవసాయ కుటుంబాన్నుండే వచ్చాను. ఉద్యోగానికి ముందు వ్యవసాయ పనులన్నీ చేశాను. వాటిలో వున్న కష్ట,నష్టాలన్నీ నాకు తెలుసు. అంతేకాదు, ఆరు సంవత్సరాల వ్యవధిలో రెండు దఫాలుగా గ్రామీణ ఆర్థిక, సామాజిక సర్వే నామిత్రులతో కలిసి చేశాను. ఆ సర్వే ఆధారంగా మీ ఉచితాల బండారం బయటపెడతాను.గ్రామాల్లో ఒక వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరంలో ఎన్ని దినాలు పని దొరుకుతుంది, స్త్రీలకు, పురుషులకు విడివిడిగా వివిధ సీజన్లలో యిచ్చే కూలిరేట్లు, కుటుంబంలో పని చేసే వారి సంఖ్య లాంటి వివరాలు సర్వేలో సేకరించాలి. ఈ వివరాలు వుపయోగించి వారి కుటుంబ సాంవత్సరిక ఆదాయాన్ని లెక్కించాలి. అట్లాగే ఆ కుటుంబానికి సంవత్సరం మొత్తంలో అయ్యే ఖర్చు లెక్కించాలి. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువని తేలితే ఆ కుటుంబం లోటులో వుందని అనుకోవాలి. అది పస్తుల పాలవుతున్న కుటుంబం అని అర్థం చేసుకోవాలి. లేదా, అప్పుల పాలవుతున్న కుటుంబం అని అనుకోవాలి. ఆ లోటుకు కారణం మాత్రం యీ కుటుంబంకాదు. ఆ లోటుకు కారణం వారిమీద జరిగే శ్రమదోపిడీ. లేదా కూలి వానికి తగినంత పని దొరికి వుండకపోవచ్చు. లేదా, రెండూ జరిగి వుండవచ్చు. యీ కారణాలలో దేనివలన అయినా యీ లోటు యేర్పడి వుండవచ్చు. ఆ లోటుకు కారణమైన వాళ్లే (దోపిడీదారులు) ఆ లోటును భర్తీ చేయాలి. అలాంటప్పుడు అది ఉచితమెలా అవుతుంది? అది దోచుకున్న సొమ్మును పూర్తిగా గాని, పాక్షికంగా గాని తిరిగి యివ్వటమే కదా! ప్రభుత్వం పేదలకిచ్చే రాయితీలు, తాయిలాలు, అన్నీ యీ శ్రమ దోపిడీ కారణంగా ప్రభుత్వం దగ్గర పోగుపడే సామాజిక మిగులు నుండే వస్తాయి. కాబట్టి అవన్నీయేవీ "ఉచితా"లు కాదు. అవి, కూలీల కష్టార్జితం మాత్రమే. అవి "వుచితా"లని మీరు భ్రమపడుతున్నారు.ఆరు సంవత్సరాల వ్యవధిలో మేము జరిపిన రెండు సర్వేల్లో, మొదటిది 2008లో జరిగింది. వుమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 20 గ్రామాలు సర్వే చేశాము. డేటా ఎనలైజ్ చేస్తే వచ్చిన ఫలితాలలో మన విషయానికి సంబంధించినవి యీ విధంగా వున్నాయి. 1 గ్రామాల్లో భూమిలేని కుటుంబాలు దక్షిణ కోస్తా జిల్లాల్లో (ప్రకాశం జిల్లా మినహా) 70 నుండి 80 శాతం వరకు వున్నాయి. మిగిలిన జిల్లాల్లో అవి 40 నుండి 50 శాతం వరకు వున్నాయి. అంటే దక్షిణ కోస్తాలో అత్యధిక కుటుంబాలకు సెంటుభూమి కూడా లేదు. భూమిలేని వాళ్లు కూలిపని చేసుకోవలసిందే కదా! వ్యవసాయ కార్మికులు, పేదరైతుల సమాచారంతో పాటు యితర వర్గాల సమాచారం కూడా సేకరించాము. 2 గ్రామాల్లో సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు కలిసి 59.46శాతం, అంటే సుమారుగా 60శాతం కుటుంబాల వారున్నారు. వారి సగటు తలసరి, దినసరి ఆదాయాలు వరుసగా రు.18.89లు, రు.16.80లు, రు.18.28లుగా లెక్క తేలింది. ఆనాటి ప్రొ.ఎఅర్జున్ సేన్ గుప్తా కమిటి అంచనాల ప్రకారం దారిద్ర్య రేఖ హద్దు రు.20/–లుగా లెక్క తేలింది. పై మూడు తరగతుల వారి తలసరి, దినసరి ఆదాయాలు రు.20ల కంటే తక్కువే కాబట్టి వారంతా దరిద్రంలో వున్నట్లే లెక్క. గ్రామాలలో వారి కుటుంబాలు మొత్తం 60శాతం వున్నాయి. అంటే గ్రామాల్లో సగానికి పైగా కుటుంబాలు కనీసస్థాయి జీవనం కూడా గడప లేకుండా వున్నాయని అర్థం. వారు పస్థులుంటున్నారు. వారికి న్యూట్రిషస్ ఆహారం అందటం లేదు. అంటే, కనిష్టస్థాయి జీవనం గడిపే దానికి అవసరమైనంత ఆదాయం కూడా వారికి రావటం లేదు. వారి ఆదాయంలో లోటు వుంది. ఉచితాలందుకుంటున్న జనం వీరే. ఆ "ఉచితా"లు కూడా వీరి ఆదాయాల్లో యేర్పడే లోటును పూడ్చ లేకుండా వున్నాయి. ఆ రెండవ సర్వేకూడా 20 జిల్లాల్లో, 80 గ్రామాల్లో 2014లో జరిగింది. అంటే మొదటి సర్వే తరువాత 6 సంవత్సరాలకు జరిగింది. ఆ డేటాను విశ్లేషిస్తే యీ కాలంలో కూలీలు, పేదరైతుల పరిస్థితి మరింత దిగజారిందని తేలింది. 1) యీ ఆరు సంవత్సరాలలో భూకేంద్రీకరణ పెరిగింది. గతంలో 70 నుండి 80 శాతం కుటుంబాలకు భూములేవని చూశాము. అది యిప్పుడు 75 శాతం నుండి 85 శాతానికి పెరిగింది. 2) యీ కాలంలో యాంత్రీకరణ గతం కంటే బాగా పెరిగింది అంటే, కూలీలకు పనిదినాలు తగ్గాయని అర్థం. 3) కౌలు రైతులు, సన్నకారు రైతులు కూలికి పోవటం యెక్కువ యింది. మొదటి సర్వే నాటికి సన్నకారు రైతుల మొత్తం ఆదాయంలో కూలి భాగం 37శాతం మాత్రమే. అది యిప్పుడు 63.8శాతానికి పెరిగింది. కౌలురైతులకు అది 37శాతం నుండి 58.2 శాతానికి పెరిగింది. అంటే రైతులు కూలి పనులకు పోవటం యెక్కువయిందనేగా దానర్థం. వీళ్లు కూడా కూలి పనులకు ఎగబడితే కూలీల మధ్య పోటీ పెరిగి కూలిరేట్లు తగ్గుతాయి. (రైతులు కూడా కూలి పనులకు పోవటం వాళ్లకదేమీ సరదా కాదు. యిళ్లు గడవకనే వాళ్లు కూడా కూలి పనులకు పోతున్నారు.) పనిదినాలు తగ్గితే, వారి ఆదాయాల్లోని కూలి భాగం తగ్గాలి కదా! తగ్గింది. మొదటి సర్వేలో వ్యవసాయ కార్మికుల మొత్తం ఆదాయంలో కూలి భాగం 88.6శాతం వుంటే, అది రెండవ సర్వేలో 53శాతానికి పడిపోయింది. యీ తగ్గిన భాగాన్ని కొంత వరకైనా పూడ్చుకోటానికి వాళ్లెన్ని తిప్పలు పడ్డారో డేటా చూస్తే గాని మనకు అర్థం కాదు. యింతచేసినా వారి కడుపు నిండుతుందా? అనుమానమే. యిలాంటి వాళ్లను వుద్దేశించి "ఉచితా"లు యిస్తే పని చేయరు. మనం పరాన్నభుక్కులను తయారు చేస్తున్నాము అని సుద్దులు చెప్పటం యెంత అమానుషం? మరొక మాట కూడా జడ్జిగారు అంటారు. ఏమని? లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టటంతో ప్రజలు "వుచితా"ల పైనే ఆధారపడుతున్నారని, పని చేయటానికి యిష్టపడటం లేదని, వ్యవసాయదారులకు కూలీలు దొరటం లేదని అన్నారు. కూలీలు దొరకకపోవటానికి, యీ "ఉచితా"లకు యెలాంటి సంబంధం లేదు జడ్జిగారూ! గ్రామాల్లో పూర్వం 5,6 పంటలు పండించేవారు. వేరు, వేరు కాలాల్లో వేరు, వేరు పంటలు పనులు కల్పిస్తూ వుండేవి. దానివలన కూలీలకు సంవత్సరం పొడవునా (ఒక్క మండు వేసవి తప్ప) పనులు దొరికేవి. ఆయా గ్రామాల్లో తయారయ్యే పనిదినాలన్నీ ఆ గ్రామాలలో వున్న కూలీలకే దక్కేవి. కాబట్టి కూలీలకు పనిదినాలు యెక్కువగా దొరికేవి. యిప్పటికంటే వారి పరిస్థితి కొంతవరకు మెరుగ్గా వుండేది. కాని యిప్పుడు పంటల పద్ధతి మారిపోయింది. ఎక్కువగా మోనోక్రాపింగ్ పద్ధతి వచ్చింది. వూరంతా ఒకే పంట, లేదా రెండు పంటలు. ఒక్క వూరే కాదు. రాష్ట్రమంతా యింతే. కాబట్టి పనులు సీజనల్‌గా తయారయ్యాయి. ప్రధానంగా నాట్లు, కోతలు అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. కాబట్టి రెండు దఫాల్లో మొత్తం పనులు పూర్తి కావాలి.

# శివరాత్రి నుంచి అందుబాటులోకి అంబర్ పేట ఫ్లైఓవర్

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు చెక్**

**రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ జాప్యం వల్లే ఫ్లైఓవర్ పనుల్లో ఆలస్యం**

**ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు నిర్మాణం, గ్రీనరీ పనులు చేపడుతాం**

**అంబర్ పేట ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఫిబ్రవరి 25, నగర వాసుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు మరో ఫ్లై ఓవర్ త్వరలో అందుబాటులోకి రానుంది. శివరాత్రి నుంచి అంబర్పేట ఫ్లైఓవర్నగర వాసులకు అందుబాటులో ఉంటుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. గోల్నాక చర్చ్ నుంచి అంబర్పేట్ వాణి ఫోటో స్టూడియో వరకు ఫ్లైఓవర్ పరిశీలించారు కిషన్ రెడ్డి. అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రితో పాటు రోడ్లు భవనాల శాఖ, నేషనల్ హైవే అధికారులు జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, రెవిన్యూ అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. "చాదర్ ఘట్నుంచి వరంగల్ కు వెళ్లే జాతీయ రహదారికి గతంలో ఎన్టీఆర్సీఎంగా ఉన్న సమయంలో రోడ్డు వైండింగ్ చేశారు. అంబర్ పేట చే నెంబర్ వద్ద శ్మశాన వాటిక ఉండటంతో రెండు వైపులా రోడ్డు వైండింగ్ కుదరలేదు. నేను అంబర్ పేట ఎమ్మెల్యేగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరాను. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుంది. స్థానికులు సైతం నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఈ జాతీయ రహదారి నుంచి వెళ్లే వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలు కూడా ట్రాఫిక్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో నగరంలో అంబర్ పేట్ ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని అడిగినప్పుడు ఆయన వెంటనే అంగీకరించి మంజూరు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ అంబర్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూర్తిగా సహకరించి పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే.. భూసేకరణ అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. కనుక తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి కేంద్రానికి సహకరించాలి. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా భూసేకరణకు స్థలం నేషనల్ హైవే అథారిటి కి అప్పగించలేదు. దాన్ని త్వరగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి.జీహెచ్ఎంసీ , నేషనల్ హైవే అధికారులతో ఇటీవల ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాను. అంబర్ పేట్ ఫ్లైఓవర్ కింద రోడ్డు వేయడంతోపాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను నేను సూచించాను.ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని అధికారులు చెప్పారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ను పైనుంచి పంపి.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని వారికి సూచించాను. కనుక మిగిలిన 6 చోట్ల కూడా కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటి (కి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని' కిషన్ రెడ్డి వెల్లడించారు.ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి వాహనాలను అనుమతించి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను కిషన్ రెడ్డి ఆదేశించారు. ఈ అంబర్ పేట్ ఫ్లైఓవర్కు సంబంధించి గతంలో అప్పటి సీఎం కేసీఆర్ కు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి పలు లేఖలు ఆయన రాశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిన 6 చోట్ల భూసేకరణను చేపట్టాలని కిషన్ రెడ్డి కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేయగా, ఏండ్ల తరబడి నెలకొన్న ట్రాఫిక్ కష్టాలకు ఈ శివరాత్రితో కొంత ఉపశమనం లభిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# 48 గంటల్లో ఏడుగురు రైతుల ఆత్మహత్యలు

## రేవంత్ పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25**కేవలం 48 గంటల్లోనే రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నా, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకొని ఉన్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోజుకు ఒక రైతు చొప్పున ఇప్పటివరకు 450 మంది రైతులు చనిపోయారని, అయినా రేవంత్ రెడ్డిలో కనీసం చలనం కూడా లేదని విమర్శించారు. ఒకప్పటి రోమ్ చక్రవర్తి నీరో లెక్కనే రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని, ఇప్పుడు 36వ సారి ఢిల్లీకి వెళ్లారని చెప్పారు. ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని, హోంశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖలకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్ధుడైన రేవంత్ రెడ్డి, తెలంగాణ నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తాడా అని ప్రశ్నించారు.

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డితో పాటు సుమారు 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వాళ్లను పార్టీలో సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, 15 నెలల స్వల్ప కాలంలోనే అధికార పార్టీని వదిలి ప్రతిపక్ష బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని, ఇది రాష్ట్రంలో వీస్తున్న గాలికి సంకేతమన్నారు. ఒక్క స్టేషన్ ఘన్పూర్ మాత్రమే కాదు, సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు గెలిచినా ఓడినా ఫరక్‌లేదని రేవంత్ చిద్విలాసంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్‌కు నిద్రలో కూడా కేసీఆర్ గుర్తొస్తున్నారని, నిజానికి మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తాను ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ కలలో కూడా ఊహించలేదని ఎద్దేవా చేశారు.

రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించడం కేసీఆర్ పాలన దక్షత, రైతులపై ప్రేమకు నిదర్శనమన్నారు కేటీఆర్. శివుడు గంగమ్మ తల్లిని దివి నుంచి గుడికి తీసుకొస్తే, కేసీఆర్ గోదావరి నదిని 80 మీటర్ల నుంచి 618 మీటర్ల పైకి తీసుకొచ్చి కొండపోచమ్మ సాగర్‌ను నింపారని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజ్‌లలో 340 పిల్లర్లు ఉండగా, ఒక పిల్లర్ పగిలితే కాంగ్రెస్ నాయకులు నానా యాగి చేశారని, కాంగ్రెస్ నాయకులు దున్నపోతు ఈనింది అంటే బీజేపీ వాళ్లు దుడ్డె కట్టేయమన్నట్టు కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసి తెలంగాణ ప్రజల మనసుల్లో విష బీజాలు నాటారని ఆరోపించారు.

సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయినా, ఎస్ ఎల్ బి సి టన్నెల్ కూలిపోతే, ఖమ్మం పెద్దవాగు బ్రిడ్జి కొట్టుకపోతే ఏ బీజేపీ నాయకుడూ మాట్లాడడం లేదని, ఇవాళ రేవంత్ ప్రభుత్వానికి రక్షణ కవచంలా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం పిల్లర్ పగిలినప్పుడు హడావుడి చేసిన ఎన్‌డీఏ, ఈ ప్రమాదాల విషయంలో మౌనంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంపై వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద అడిగితే, దేశ భద్రతకు సంబంధించినదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. తెలంగాణలో రాహుల్–రేవంత్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధానమంత్రి మోడీ ఆరోపించినా, ఇప్పటిదాకా బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

రెండు కోట్ల లాభం మాత్రమే ఆర్జించిన రేవంత్ బామ్మర్దికి సంబంధించిన శోధా కంపెనీకి 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టును రేవంత్ రెడ్డి అక్రమంగా కట్టబెట్టారని, దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ఆరు నెలలైనా చర్యలు లేవని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడీ దాడులు జరిగినా, ఇప్పటిదాకా ఏం జరిగిందో ఈడీ బయటపెట్టలేదన్నారు. తెల్లారితే కేసీఆర్‌ను విమర్శించే రేవంత్ రెడ్డి, బీజేపీని ఒక్క మాట కూడా అనడని, బీఆర్ఎస్, కేసీఆర్ ఉన్నంత వరకు కాంగ్రెస్, బీజేపీల పప్పులు ఉడకవని కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు.

లగచర్లలో తన అల్లుడి ఫ్యాక్టరీకి భూములు ఇవ్వనందుకే అక్కడి రైతులపై రేవంత్ అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, లగచర్ల లంబాడ సోదరుల కోసం ఢిల్లీ వరకు వెళ్లి కొట్లాడి బెయిల్ తెప్పించినట్లు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామంటూ కొడంగల్ నియోజకవర్గంలోనే తిరుగుబాటు మొదలైందని, కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని, అక్కడ బీఆర్ఎస్ బంపర్ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రజలు ఇప్పుడిప్పుడే పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారని, బీఆర్ఎస్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నారని, రేవంత్‌ను చూసిన తర్వాతే కేసీఆర్ విలువ అర్థమవుతుందని అన్నారు. రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతలేవు కానీ, ఢిల్లీలో ఉండే రాహుల్ గాంధీకి మాత్రం రేవంత్ టకీ టకీమని పైసలు పంపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేశారని, పది నెలల కేసీఆర్ పాలనలో సంవత్సరానికి 41 వేల కోట్ల అప్పు చేసి సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని సంస్కరించామని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం కట్టామని, మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చామని తెలిపారు.

రైతుబంధు రూపంలో 73 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాల్లో వేశామని, 28 వేల కోట్లతో రెండుసార్లు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశామని, జిల్లాకొక మెడికల్ కాలేజీ, వరంగల్లో అతిపెద్ద హాస్పిటల్, ఘన్పూర్‌లో కాళోజీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్, అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్, 200 గురుకుల పాఠశాలలను 1000కి పెంచామని వివరించారు. సంవత్సరానికి 40 వేల కోట్ల అప్పుతో ఈ కార్యక్రమాలు చేశామని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలల్లో 1,50,000 కోట్ల అప్పు చేసి ఒక్క ప్రాజెక్ట్ కూడా ప్రారంభించలేదని, కొత్తగా ఒక్క ఇటుకైనా పేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అవుతుందని కేసీఆర్ ముందే చెప్పారని, ఈ లక్షన్నర కోట్ల అప్పుతో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నారని విమర్శించారు.

స్టేషన్ ఘన్పూర్‌లో రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ అద్భుతంగా పనిచేస్తోందని, సంస్థాగతంగా పార్టీని నిర్మించుకుందామని, తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడేది కేసీఆర్, గులాబీ సైన్యమేనని పిలుపునిచ్చారు. పార్టీ రజతోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకుందామని కేటీఆర్ ప్రకటించారు.

# తెలంగాణ కొత్త రేషన్ కార్డులు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25**(భారత్ సమాచార్)తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం నుంచి కీలక అప్డేట్ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ శుభవార్త వినిపించింది. లక్ష కొత్త రేషన్ కార్డులను ఒకే రోజున పంపిణీ చేయనుంది. దీనికి ముహూర్తం కూడా ఖరారు చేసింది. మరి అది ఎప్పుడు? అనే పూర్తి వివరాలు ఇప్పుడుతెలుసుకుందాం.

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వక సంవత్సరాలు గడుస్తున్నాయి. రాష్ట్రంలో 2014 నుంచి కొత్త కార్డులు జారీ చేయలేదు. ఈ క్రమంలో లబ్ధిదారుల సంఖ్య చాలా పెరిగింది. ఈ పది సంవత్సరాలలో పెళ్లి చేసుకొని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. ఇది వరకే ప్రజాపాలన, గ్రామ సభల్లో అప్లికేషన్లు పెట్టుకోగా, ఇటీవల మీ సేవ కేంద్రాల ద్వారా కూడా అర్హుల నుంచిదరఖాస్తులుస్వీకరిస్తున్నారు. తాజాగా రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం నుంచి ముఖ్య అప్డేట్ వచ్చింది. లబ్ధిదారులకు కొత్త కార్డులు పంపిణీ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది.జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా, మార్చి 1న హైదరాబాద్?, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం తాజాగా డిసైడ్ అయింది. మార్చి 1వ తేదీన ఒకేసారి లక్ష కొత్త రేషన్? కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయనుంది. వచ్చే నెల 1న మూడు జిల్లాల పరిధిలో దాదాపు లక్ష మందికి పైగా కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో ఇరవై రెండు వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, హైదరాబాద్ నగరంలో 285 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు సమాచారం.

ఈ జిల్లాల్లో మాత్రం మార్చి 8 తర్వాత: రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు(మెదక్?, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ) జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో, ప్రస్తుతానికి ఈ మూడు(హైదరాబాద్?, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ) జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి సర్కార్ సిద్ధమైంది. మార్చి 8 తరవాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ఈ మేరకు? ట్వీట్? చేశారు

# ప్రాచీన శిల్పకళకు ప్రతిరూపం ధర్మపురి శివాలయం

భారత దేశ ప్రాచీన సంస్కృతీ సభ్యతలకు నిలయంగా సనాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా, వేదవేదాంగ శాస్త్రాగమ, నృత్య గీత నాట్యాది సకల కళలయందు నిష్ణాతులైన ధార్మిక కార్యాదరణాసక్తులైన ప్రజానీకంతో, మరెచ్చటా కానరానన్ని ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్న పలు దేవాలయాల సముదాయం కలిగి, రాష్ట్రంలో సుప్రసిద్ధ ప్రాచీన పవిత్ర గోదావరి తీరస్థ తీర్థంగా, పుణ్య క్షేత్రంగా మిగుల ప్రాచుర్యం పొందింది నాటి అవిభక్త కరీంనగర్, నేటి నూతన జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రం. శ్రీలక్ష్మీనరసింహ, శ్రీరామలింగేశ్వరస్వాముల దేవాలయాలు, మసీదూ పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి సాక్షీ భూతంగా నిలిచియుంచీ క్షేత్రరాజం. గంభీర గౌతమీనది తీరాన వెలసి, అలనాటి శిల్పకళా చాతుర్యానికి ప్రతిబింబమై పౌరాణిక ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని దక్షిణ కాశిగా పేరెన్నిక గనుటకు మూలకారణమైనది ఈ క్షేత్రం లోని శ్రీరామచంద్ర స్థాపిత శ్రీరామలింగేశ్వరాలయం. భృగు మహర్షి త్రిమూర్తులను పరీక్షించిన నేపథ్యంలో, కైలాస మేగిన సందర్భంలో, నిత్యానందంలో మునిగి తేలుతూ, ఆ మహర్షి రాకను గమనింపని పార్వతీ పరమేశ్వరులను గాంచిన భృగు మహర్షి, శివుడు లింగరూపులో ఉంటూ, ఎవరిచేత పూజింపబ డకుండునట్లు శాపమిచ్చెనని పురాణాలు విశదీకరిస్తున్నాయి. తన శాప విముక్తి పరమ శివుడు, మహా విష్ణువును గురించి ఘోర తపస్సు చేయగా రామావతారంలో, ధర్మపురి క్షేత్రంలో స్వయంగా తాను లింగాన్ని ప్రతిష్టించి, పూజించి శాప నివోచనం కలిగించ గలనని మహా విష్ణువు వరమిచ్చినట్లు స్థానిక పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. రామావతారంలో దశరథుని ఆజ్ఞానుసారం వనవాస దీక్షలో, దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి క్షేత్రానికి ఏతెంచిన శ్రీరాముడు అలనాటికే వెలసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఈశాన్యాన, సైకత (జసుల) లింగాన్ని ప్రతిష్ఠ చేసినట్లు, శ్రీరామునిచే స్థాపించ బడినందున శ్రీరామలింగేశ్వరుడని నామాండితుడై నట్లు స్థల పురాణం స్పష్టం చేస్తున్నది. ఆరవ శతాబ్దంలో స్థాపించబడి, ఎనిమిదవ శతాబ్దాంతం వరకూ వర్ధిల్లిన చాకుక్య రాజుల ప్రాభవంలో పునర్మించ బడిన రామేశ్వరాలయంలోని గణేశ విగ్రహములు అలనాటి శిల్పకళకు అద్దం పడుతున్నాయి. క్రీ.శ.973 నుండి 1140 వరకు పాలించిన కల్యాం చాళుక్యుల వంశానికి చెందిన విక్రమార్క బిరుదాంకితుడుగు ఆరవ విక్రముని (1076–1126) నాటి శిలాశాసనం ఈ ఆలయంలో ఉంది. ఇందులో ఈ చాళుక్యరాజు పరమేశ్వర, రణ రంగభైరవ, మార్వల భైరవ, ఆయత గంధ వారణ, విక్రమాదిత్య బిరుదులతో ప్రశంసింప బడినాడు. శాలివాహన శకం 1168 పరాభవ నామ సంవత్సర కాలం నాటి కాకతి గణపతి దేవుని శిలాశాసనం రామేశ్వరాలయంలో పూర్వపు చాళుక్య స్థంభం పైనే చెక్కబడి ఉంది. గణపతి దేవుడు ఇచటి రామేశ్వర, చండికల అంగరంగ వైభోగములకు గావించిన కొన్ని దానములు శాసనములలో పేర్కొనబడినవి. చాళుక్య శైలిలో బొజ్జ ఎత్తుగా నుండి, సహజమైన ఏనుగు తలను కలిగి, మానవ రూపంలేని గణపతి విగ్రహం ఆలయ సముదాయంలో నుంది. శివాలయ శిఖర నిర్మాణంలో చాళుక్య శైలి ఉంది. శిఖరం చాపాకృతిని పోలి. కిందనుండి పైకి ఎక్కుపెట్టిన విల్లులా ఉంది. శిఖర సౌందర్యానికి పైన ఆమలకములు వృత్తకారంలో చుట్టూరా కలిగి, ఆంతకుపైన కలశం, తూర్పున శుక నాసం ఉన్నాయి. శుక నాసం చిలుక ముక్కు లాగ ముందుకు పొడుచుకు వచ్చిన గూడు, శిఖర నిర్మాణం ఉత్కళ శైలిలో, లింగరాజ స్వామి ఆలయం (భువనేశ్వర్) దేవాలయ శఖరాకృతిని పోలి ఉంది. ప్రవేశ మంటపం తర్వాత దూరంగా గర్భాలయంలో మొదట ముఖ మంటపం ఉండి. మధ్యన గల రంగ శిల ప్రాచీనంగా నర్తకీమణుల వేదిక, నేడు అది వల్ల బండ.తర్వాత చీకటిగా.నుండే అంత రాళం, అపైన గర్భ గృహం. అందు శ్రీరామచంద్ర స్థాపిత సైకత (జముక) లింగం, ముఖ మంటపము, ప్రవేశ మంటపము, గర్భ గృహములు, ఆలయ ప్రాంగణంలో దాటితే శివుని దర్శనం. అలయ ప్రాంగణంలో మూడు ద్వారాలకు అభిముఖంగా నల్లరాతితో నిర్మించిన ఆభరణాలు అధికంగా గల, పీఠంపై ఉబ్బెత్తు హారాలు గలిగి, కాకతీయ ఆల యాలలోవలె శిలాకృతులు, జిలుగు నగిశీలు, మెడలో గంటలు, మువ్వల పట్టి, మెడ పట్టెడలు, గంగడోలు, వంపు తిరిగిన మెడ, వృషణాలతో నందులు ఉన్నాయి. పైకప్పుపై అపురూపాలైన ఏక ముఖ ద్వి దేహ నందులు నాలుగు మూలల ఉండేవి. సాలహార పునర్నిర్మాణ సమయంలో కూల్చి వేయడం జరిగింది. దేవాలయం కప్పుకన్నా ఎ త్తుగా, నిటారుగా 15అడుగుల ఎత్తు ఉన్న ధ్వజ స్థంభం (విజయ స్థంభం) ఉంది. శివాలయ ఈశాన్య భాగాన గణపతికి ప్రత్యేక గుడి ఉంది. ఇది కూర్చోని ఉన్న భారీ విగ్రహం. చాళుక్యుల కాలం నాటి విగ్రహానికి కుడి చేతులో గద ఉంది, నాగభంధం కలదు .ఎడమ చేతిలో గండ్రగొడ్డలి వంటి ఆయుధం, ఎడమ కింది చేతిలో మోదకాలు (ఉండ్రాళ్ళు) ఉన్నాయి. చెవులు చేటంత విశాలంగా ఉన్నాయి. రెండు వీర గల్లుల శిల్పాలున్నాయి. పదాతిదళపు వీరుడు శతృవులను చీల్చి చెండాడు తున్న దృశ్యం, ప్రాంగణం బయట నాగిని విగ్రహముంది. పైన నాగుల ఐదు పడగలతో కింద స్త్రీమూర్తి, చివర తోక, లేకుండా ఉంది. ఎనిమిది చేతుల మహిషాసుర మర్ధిని విగ్రహం ఉంది. అలాగే అపురూపాలైన బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ లేదా వరాహ పురాణంలో చెప్పబడిన యోగీశ్వరి ఆదిగా సప్తమాతృకల విగ్రహాలున్నాయి. ఒకే పీఠంపై చతురస్రాకార శిల్పమిది. ఇరు పార్శ్వా లలో గణపతి వీర భద్రుని విగ్రహాలు ఉన్నాయి. ప్రధాన దైవత లింగం కాక, ముఖ మంటపంలో వాయవ్యాన కాశీ విశ్వనాథుడు పేరుతో పూజలందుకునే 4 అడుగుల ఎత్తుగల లింగం ఉంది. దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి గోదావరిలో స్నానమాచరించి, శివ పూజ చేసేందుకు, హనుమంతుని లింగం తెమ్మని కాశీకి పంపగా, ప్రతి ప్రతిష్టించే సమయానికి ఆంజనేయుడు రాని స్థితిలో, సైకత లింగ ప్రతిష్ట గావించారని, ఆలస్యంగా ఏతెంచిన హనుమ సేవలు వృర్థం కాకుండా, హనుమల్లింగాన్ని ప్రతిష్ఠచేసి, ఆ లింగాన్ని పూజించాకే, గర్భాలయంలోకి వెళ్ళేలా నియమం శ్రీరాముడు ఏర్పరచారని స్థల పురాణం స్పష్ట పరుస్తున్నది. ఆలయంలో 13వ శతాబ్ధం కాలంనాటి చండిక విగ్రహం కలదు. ఈ విగ్రహంలో అమ్మవారు చక్రస్తని, త్రిశూల, ఖడ్గహస్త, మకుట ధారిణి, చతుర్భుజ, శూల ధారిణిగా ఉంది. కాశీ విశ్వనాథుని పక్కన ప్రాచీన పార్వతీదేవి శిల్పం, మహిషాసుర మర్ధిని, షణ్ముఖుడు (కుమార స్వామి), ఉమా మహేశ్వరులు విడివిడిగా నల్ల శిలపై మలచబడి ఉన్నాయి. ఆలయంలో విక్రమాదిత్యుని, గణపతి దేవుని, ప్రధాన ద్వార కడప ముందర, బంకుళ్ళలో, దక్షిణ ప్రవేశ ద్వార స్థంభం, నైరుతి దిశలో ప్రహారీగోడ బాహ్యాది ఆరు శాస నాలున్నాయి. చుట్టూ రథం తిరిగేంత ప్రాంగణం, 10 అడుగుల ప్రహారీ కలిగి ఉన్నదీ ఆలయం. చారిత్రిక నేపథ్యం ప్రకారం, క్రీ.శ.1309లో ఢిల్లీనేలిన అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాపూర్, ఇందూరు (నిజామాబాద్ ) మీదుగా ధర్మపురి మార్గంలో కాకతీయుల పైకి దండెత్తి వెళ్ళిన సమయంలో క్షేత్రంలోని రామేశ్వర, నృసింహాలయాలు ధ్వంసం చేయబడినవి. క్రీ.శ.1332–1367 మధ్యకాలంలో తెలంగాణా లోని వెలమ వీరుల సాయంతో, ముస్లింల నుండి దాస్య విముక్తి కలిగించిన ముసునూరి కాపయా మాత్యుని పాలనా కాలంలో, పరమహంస పరి వ్రాజకాచార్య నారాయణాశ్రమ స్వామి ఉభయ దేవాలయాలకు చేయూతనిచ్చి తిరిగి అర్చనాదు లకై కట్టుదిట్టం చేశారు. అబుల్ హసన్ తానాషా(1674–1687) మంత్రియగు మాదోభా నూజీ సూర్యప్రకాశ రావు మజుందార్ (మాదన్న మంత్రి) ఉభయ ఆలయాల అర్చనకు సహకరించారు. నాటినుండి స్థానిక దాతలైన విప్రవరుల, ఆర్యవైశ్యుల, భక్తుల సహకారంతో పూజా నైవేద్యాది విధివిదాన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగిస్తూ, కొంతకాలం క్రితం దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకో బడింది. ఫలితంగా లక్ష్మీనరసింహ దేవస్థానంలో అంతర్భాగమైంది. వివిధ ధర్మకర్తల మండలుల కృషితో, దాతల చేయూ తతో నిధులను ప్రోగుచేసుకుని ముఖ్యమంత్రి సర్వశ్రేయో నిధి ద్వారా ప్రత్యేక నిధులు పొంది దేవాలయ పునరుద్ధరణ, సాలహార నిర్మాణం, అమ్మవారు, నంది, కలష, నవగ్రహ విగ్రహ ప్రతిష్టలు పూర్తి చేసుకుని , శృంగేరి శంకరాచార్య బహూకృత ఆదిశంకర, శారదామాత మూర్తులను ఆలయంలో ప్రతిష్టిం చడం జరిగింది. శివరాత్రి, శివ కళ్యాణం, రథోత్సవం, గణపతి నవగ్రహ పూజలు, శంకర జయంతి, శరన్నవరాత్రుల ఉత్సవాలను, నరసింహ స్వామివారల బ్రహ్మోత్సవ వేడుకలలో అంత ర్భాగంగా ఉత్సవాలను ఈ ఆలయంలో ఏడా సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథం, ప్రవీణ్ కుమార్, సిబ్బంది, ఏర్పాట్లు చేశారు.

# ఆచరణాత్మక మానవతావాది హేమలతా లవణం

జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి జరిపిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం.

స్వాతంత్ర్యానంతర భారత దేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి అవిరళకృషి చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు. సంఘం విస్మృతుల్కెన దళితులను, గిరిజనులను సంస్కరణోద్యమ అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మ్కెలురాయిగా మిగిలారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, సంఘసేవకుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణానికి జీవన సహచరిగా, అన్నింటినీ మించి సాంఘిక సంస్కర్తగా చిరపరిచితులు ఆమె. ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించి, వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్న ఆమె నాస్తికురాలిగా మారారు. ప్రశ్నించే చైతన్యం, పరీక్షించే మనస్తత్వం, సమాజంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, దారిద్ర్యాన్ని, అసమానతలను తొలగించి తోటి మానవులకు తోడ్పడాలన్న ఆలోచన ఆమెను క్రొత్తపుంతలు తొక్కడానికి పురికొల్పాయి. తనలో నిహితమైన శక్తి సామర్థ్యాలను, సంఘ సంస్కరణాభిలాషను, సమాజ కళ్యాణ కార్యక్రమాలను పెంపొందించేందుకు ఆమె ముందడుగు వేశారు. స్టువర్టుపురం దొంగతనాలు వృత్తిగా జీవించిన కుటుంబాలను మంచి మార్గంలో పెట్టిన మనత హేమలతదే. హేమలతా లవణం (ఫిబ్రవరి 26, 1932 – మార్చి 20, 2008) గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా మరియమ్మలకు 1932 సంవత్సరం ఫిబ్రవరి 26 న ఆఖరి సంతానంగా జన్మించారు. ఆమె ప్రాథమిక, మాధ్యమిక విద్య గుంటూరులో సాగింది. మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏ బంగారు పతక గ్రహీత. నాస్తికత్వం, ప్రజాస్వామ్య విలువలు, గాంధేయ వాదం తదితర విలువలకు కట్టుబడిన గోరా కుమారుడు లవణంతో ఆమె వివాహం జరిగింది. వర్ణభేదాలను అతిక్రమించి జరిగిన ఆమె వివాహం అప్పట్లో సంచలనం కలిగించింది. వినోబా భావే భూదాన యాత్రలో ఆయనతో పాటు చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తన తెచ్చేందుకు కృషిచ్దేశారు. 1961లో వాసవ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటు పడ్డారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి అని సేవా సంస్థను స్థాపించి వెనుక బడిన వారిలో, నిమ్న కులాల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. 1981లో కావలిలో 'నవవికాస్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా అణగారిన వర్గాలను ఆదుకొన్నారు. జోగినులను, వారి పిల్లలను ఆదుకోవడానికి 'సంస్కార్' చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచారు.

అంధ విశ్వాసాలు 'బాణామతి' మహిళల జీవితాలను ధ్వంసం చేస్తోన్న వైనాన్ని గుర్తించి వాటిని ఆరోగ్య సమస్యగా గుర్తింప చేయడానికి కృషి చేశారు. రెండు వేలకు పైగా జోగినులను సంస్కరించడమే కాక ప్రభుత్వం చేత వారికి పొలాలు ఇప్పించి, జోగినులకు వివాహాలు జరిపించారు. సంస్కార్ సంస్థను స్థాపించి, నిజామాబాదు జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలణకు ఆమె చేసిన కృషి ఫలితంగా "ఎన్టీ రామారావు ప్రభుత్వం జోగినీ వ్యవస్థ నిర్మూలణ చట్టాన్ని" తెచ్చింది. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాలికల కోసం నిజామాబాద్ జిల్లా, గాంధారి గ్రామంలో ప్రత్యేక పాఠశాల నిర్మించారు. చైల్డ్ ఎట్ రిస్క్ (సి.ఎ.ఆర్) పేరుతో దొంగలు, తాగు బోతులు, వ్యభిచార వృత్తిలో కూరుకు పోయిన వారి పిల్లల కోసం సంస్కరణ కేంద్రం స్థాపించారు. "గోరా కోడలు కావడం తన జీవితంలో జరిగిన గొప్ప విషయం" అనేవారు హేమలత. అప్పటి వరకు ఇంటి బాధ్యతలు చదువుకి మాత్రమే పరిమితమైన ఆమె బయటి ప్రపంచాన్ని చూసింది లవణంతో కలిసి చేసిన యాత్రల్లోనే. అయితే, అతి తక్కువ కాలంలోనే సంఘసేవికగా మారి పోగలగడం వెనుక ఆమెలో ఉన్న దయా గుణం, స్పందించే హృదయం కారణాలు అంటారు. జాషువా కావ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న దృఢసంకల్పంతో వాటన్నిటీ్ని ముద్రించారు. స్వయంగా పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. అహింసా మూర్తులు – అమర గాథలు, నేరస్థుల సంస్కరణం, జీవన ప్రభాతం, జాషువా కలం చెప్పిన కథ, మా నాన్నగారు, జీవన సాగరం, అనుభవ తరంగాలు, నేరస్తుల సంస్కరణ, తాయెత్తు – గమ్మత్తు, మృత్యోర్మా అమృతంగమయ వంటి పలు రచనలు చేసిన ఆమె 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆత్మగౌరవ పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుంచి దేశస్నేహి పురస్కారం, అమెరికా నుంచి ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2003 సంవత్సరానికి రెడ్ అండ్ వైట్ బ్రేవరి అవార్డు, సావిత్రి పూలే అవార్డు వంటివి ఎన్నో పొందారు. ఆంధ్ర, నాగార్జున విశ్వ విద్యాలయాల సిండికేట్ మెంబరుగా పనిచేశారు. స్టూవర్టుపురం దొంగల పునరావాసం – సంస్కరణ దురాచారంపై హేమలతా లవణం విశేషంగా కృషి చేశారు. 1977 దివిసీమ ఉప్పెనలో బాధితులకు పునరావాస సేవలందించారు. 1979లో ప్రకాశం, నెల్లూరు, 1996 తూర్పుగోదావరి జిల్లా తుపాను విపత్తు సమయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆమె సంఘ సేవికగా చేసిన కృషికి, రచనలకు తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్, తానా ఎచ్చీవ్‌మెంట్, వరల్డ్ ఎచ్చీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నుంచి తెలుగు ఆత్మగౌరవ అవార్డులు తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ఉగాది పురస్కారాన్ని, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా భీమరత్న అవార్డును పొందిన ఏకైక మహిళ హేమలత. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి దేశంలో తొమ్మిది మంది కవులకు పురస్కారాలు అంద చేశారు. అండాశయపు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో మార్చి 20, 2008 న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు హేమలతా లవణం.

# పార్టీకి జీవీరెడ్డి షాక్...

విజయవాడ, ఫిబ్రవరి 25, తెలుగుదేశం పార్టీ యువనేత, ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి కూడా రాజీనామా చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా హ్యాండిల్ లో ప్రకటించారు. తాను ఇక ఏ రాజకీయ పార్టీలో చేరబోనని లాయర్ గా తన వృత్తిని కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. నెట్ చైర్మన్ గా ఆయన కొద్ది కాలం కిందటే బాధ్యతలు తీసుకున్నారు. అప్పటి నుంచి ఆయన ఫైబర్ నెట్ లో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను బయటకు తీసేందుకు ప్రయత్నించారు. రామ్ గోపాల్ వర్మకు పెద్ద ఎత్తున డబ్బులు చెల్లించిన వైనాన్ని జీవీ రెడ్డి బయట పెట్టి ఆయనకు నోటీసులు జారీ చేశారు. పదిహేను రోజుల్లోగా డబ్బులు చెల్లించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ మధ్య 410 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లుగా కూడా ప్రకటించారు.వారం రోజుల కిందట ఆయన ప్రెస్ మీట్ పెట్టి నేరుగా ఫైబర్‌నెట్ ఎండీ, ఐఏఎస్ దినేష్ పై ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు రాకుండా కాపాడుతున్నారని మండిపడ్డారు. 410 మంది ఉద్యోగుల్ని తీసేయమని చెప్పినా ఇంకా జీతాలిస్తున్నారని.. ఆ డబ్బుల్ని దినేష్ దగ్గర నుంచి వసూలు చేయాలన్నారు. దినేష్ పేషీలో పని చేస్తున్న ముగ్గురు అధికారుల్ని విధుల్నించి తొలగిస్తున్నట్లుగా ప్రకటించారు. ఫైబర్ నెట్ ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.జీవీ రెడ్డి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఆయన చేసిన ఆరోపణలపై ఐఏఎస్ అధికారుల సంఘం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లింది. దీంతో సంబంధిత శాఖకు మంత్రి అయిన బీసీ జనార్ధన్ రెడ్డి ఈ వ్యవహారంపై ఆటు ఫైబర్ నెట్ ఎండీ దినేష్ తో పాటు ఇటు ఆరోపణలు చేసిన ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డిని పిలిచి మాట్లాడారు. జీవీ రెడ్డి చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని అడిగినట్లుగా తెలుస్తోంది. ఆయన తన వద్ద ఉన్న సమాచారం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఇంతలో ఏమయిందో కానీ.. జీవీ రెడ్డి హఠాత్తుగా రాజీనామా చేశారు. గతంలో వైసీపీలో పని చేసిన జీవీరెడ్డి అక్కడ సరైన గౌరవం లభించకపోవడంతో టీడీపీలో చేరారు. ఆయనకు మంచి వాగ్ధాటి ఉండటంతో అధికార ప్రతినిది హోదా ఇచ్చారు. టీవీ చర్చల్లో ధాటిగా టీడీపీని సమర్థించేవారు. వైసీపీ తీరును ఎండగట్టే వారు. జీవీ రెడ్డి వ్యవహారంపై టీడీపీ క్యాడర్ లో సానుభూతి ఉంది. ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

దినేష్ రెడ్డి బదిలీ

టీడీపీకి జీవీ రెడ్డి రాజీనామా చేయడంతో ప్రభుత్వం స్పందించింది. వెంటనే ఏపీ ఫైబర్ నెట్ ఎండీని దినేష్‌ను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు ఐఏఎస్ దినేష్ ఫైబర్ నెంట్ ఎండీతో పాటు ఆర్టీజీఎస్, గ్యాస్, డ్రోన్ కార్పొరేషన్ల బాధ్యతలు కూడా చూస్తున్నారు. అన్ని బాధ్యతల నుంచి ఆయనను ప్రభుత్వం తప్పించింది. జీఏడీకి రిపోర్టు చేయమని ఆదేశించింది. అంటే ఆయనకు పోస్టింగ్ లేదని అర్థం . .గ్రూప్2 వివాదం తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మరో వివాదం చెలరేగింది. ఫైబర్ నెట్‌లో జరుగుతున్న లుకలుకలు తారా స్థాయికి చేరాయి. ఏపీ ఫైబర్ నెట్‌లో ఉన్న ఉన్నతాధికారులు మాట వినడం లేదని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి ఆరోపించారు. నాడు టీడీపీని, కూటమి పార్టీలను తిట్టిన వారందరికీ నేడు కూడా జీతాలు ఇస్తున్నారని వాపోయారు. అలాంటి వారిని కొనసాగించడం వెనుక ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. నాడు వైసీపీలో పెత్తనం చెలాయించిన వారే ఇప్పుడు కూడా సంస్థలో ఉన్నత స్థాయిలో ఉన్నందునే ఇలాంటివి జరుగుతున్నాయని ఆయన ఓపెన్ గాని చెప్పారు. ప్రెస్‌మీట్ పెట్టి ఇలా ఓపెన్‌గా అధికారులను తిట్టడం వైరల్‌గా మారింది. దీనికి టీడీపీ కార్యకర్తలు కూడా వంత పాడారు. అయితే ప్రభుత్వ పెద్దలు దీని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ వివాదంలో అసలేం జరిగిందో కానీ.. మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జీవీరెడ్డితో రాజీనామా చేయించడంతో ఆయన పార్టీ కి కూడా రాజీనామా చేశారు. ఫైబర్ నెట్ వ్యవహారం మొదటి నుంచి వివాదాస్పదంగా ఉంది. జీవీ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత పలు అక్రమాలను వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించారు. వైసీపీ హయాంలో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టించేందుకు చేసిన ప్రయత్నాలకు సంబంధించి ఫైళ్లను కూడా బయటకు తీసి.. పలు ఆరోపణలు చేశారు. అయితే ఎక్కడ గ్యాప్ వచ్చిందో కానీ.. దినేష్ కుమార్ తో ఆయనకు సరిపడలేదు. దాంతో వివాదం ప్రారంభమయింది.

# చకచకా అమరావతి పనులు

విజయవాడ, ఫిబ్రవరి 25, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. అమరావతిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పనుల్లో జాప్యమైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో టెండర్ల ఖరారులో ఆలస్యం జరిగింది. తాజాగా టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా టెండర్లను ఖరారు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు 62 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమరావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెప్తున్నారు.మరోవైపు తెలుగుదేశం పార్టీ 2014–19 మధ్యన అధికారంలో ఉన్న సమయంలో రాజధాని అమరావతిలో ఎన్‌ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం తలపెట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే దీనికి శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో గెలిచి వైసీపీ అధికారంలోకి రావటంతో ఎన్‌ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం అటకెక్కింది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో ఎన్‌ఆర్‌టీ ఐకాన్ భవనం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం నిర్మాణ కమిటీని నియమించింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సీఈవో మెంబర్ కన్వీనర్‌గా, టర్నర్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి ఒక సాంకేతిక సభ్యుడు, ఐదుగురు సభ్యులు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## మరో ఇన్నర్ రింగ్ రోడ్డు

తిరుపతి, ఫిబ్రవరి 25, ఆంధ్రప్రదేశ్‌లో మరో రింగ్ రోడ్డుకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పెద్దఎత్తున రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. రూ.506 కోట్ల అంచనా వ్యయంతో కుప్పానికి రింగు రోడ్డు, అంతర్రాష్ట్ర రహదారుల అభివృద్ధికి, వంతెనలకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రింగ్ రోడ్డు, మిగిలిన పనులకు సంబంధించి ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. కుప్పం పట్టణానికి ఇన్నర్ రింగు రోడ్డును పూర్తి చేసేందుకు రూ.54 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు అధికారులు. ప్రస్తుతం ఉన్న రోడ్లని మరో 5 కిలోమీటర్లు నిర్మించి రోడ్డును పూర్తి చేస్తారు.కుప్పం నియోజకవర్గంలో 11 బ్రిడ్జిలను నిర్మించేందుకు 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.38.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే నియోజకవర్గంలో 89 కిలోమీటర్ల రోడ్లను రూ.41.15 కోట్ల నాబార్డు నిధులతో అభివృద్ధి చేయనున్నారు. 67 కిలోమీటర్లున్న 8 రోడ్లను సీఆర్‌ఎఫ్ నిధులు రూ.134 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు అధికారులు. కుప్పం ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంగా ఉంది.. అందుకే అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు రూ.178.51 కోట్లతో ప్రతిపాదనలు పంపించామంటున్నారు అధికారులు. 43 కిలోమీటర్ల రోడ్లను కూడా 5 పనులుగా మంజూరుకు ప్రతిపాదించారు అధికారులు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రెండుసార్లు కుప్పంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆయనే స్వయంగా ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. 27 కిలోమీటర్లున్న 5 రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజలు అర్జీల్లో కోరారు. సానుకూలంగా చంద్రబాబు సానుకూలంగా స్పందించగా.. ఆ రోడ్లకు రూ.58 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు దాన్ని కూడా తాజా ప్రతిపాదనల్లో పెట్టారు అధికారులు. అంతేకాదు కుప్పంలో అభివృద్ధి పనుల కోసం నిధుల్ని కూడా కేటాయిస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలో పనులపై స్పెషల్‌గా ఫోకస్ పెట్టారు.. ఇటీవల నిధులు కేడా కేటాయించారు. తాజాగా రోడ్ల అంశంపై ఫోకస్ పెట్టారు. . మిగిలిన పనుల్ని చేపట్టారు.

# మార్చి నెల టెన్షన్...

విజయవాడ ఫిబ్రవరి 25, మార్చి నెల ఇంకో నాలుగు రోజుల్లో వచ్చేస్తుంది. మార్చి నెల వస్తుందంటే ఆంధ్రప్రదేశ్ లో కొందరు మంత్రులు భయపడిపోతున్నారు. ఎందుకంటే మార్చి నెల గంగడం పొంచి ఉందని ప్రచారం జరుగుతుండటమే అందుకు కారణం. మార్చి నెలలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల తర్వాత జనసేన నేత నాగబాబును మంత్రివర్గంలోకి చేర్చుకోనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా వస్తుంటంతో కొత్త వారికి అవకాశమిస్తారని జోరుగా టీడీపీలో ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వంలోని జనసేన, బీజేపీలకు చెందిన మంత్రులకు పెద్దగా భయం లేదు కానీ టీడీపీకి చెందిన మంత్రులే భయపడిపోతున్నారు.అయితే మంత్రి వర్గం ఏర్పడి కేవలం తొమ్మిది నెలలవుతున్నప్పటికీ ఇప్పటికీ అనేక మంది మంత్రులు పనితీరులో వెనకబడి ఉండటమే కారణం. సామజికవర్గంతో పాటు వివిధ అంశాలను ప్రాతిపదికగా చేసుకుని కొత్తగా ఎన్నికయిన వారు అంటే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారికి కూడా చంద్రబాబు తన మంత్రివర్గంలో చోటు కల్పించారు. యువకులయితే మరింత బాగా పనిచేస్తారని, తమకు కేటాయించిన శాఖలపై పట్టుసాధించడమే కాకుండా, తమకు అప్పగించిన జిల్లాలకు సంబంధించి కూటమి నేతల మధ్య సయోధ్య కుదురుస్తారని ఆయన గట్టిగా నమ్మారు. మరొక వైపు తనతో పాటు యువకులైతేనే పాలనలో పరుగులు పెడతారని నమ్మారు. కానీ ఊహించని దానికి విరుద్ధంగా జరుగుతుంది.ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ మంత్రులకు ర్యాంకులు కేటాయించారు. కనీసం ఫైళ్ల క్లియరెన్స్ లోనూ కొందరు మంత్రులు వెనకబడి ఉన్నారు. మరికొందరు మంత్రులు కేవలం బుగ్గకారులోనే తిరుగుతూ విపక్షం చేసే విమర్శలకు కూడా స్పందించడం లేదు. తన పేషీలపై కూడా పట్టులేకుండా కొందరు మంత్రుల వ్యవహరిస్తుండటాన్ని చంద్రబాబు గమనించారు. ఆయన ఎప్పటికప్పుడు మంత్రుల పనితీరుపై నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఈ ప్రకారం చూస్తూ నాగబాబుతో పాటు నలుగురైదుగురు మంత్రులపై వేటు పడే అవకాశముందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. వారి స్థానంలో సమర్థులైన వారిని నియమిస్తూ మరింతగా పాలన గాడిన పడుతుందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. కొందరు మంత్రులు ఇప్పుడిప్పుడే ఆకస్మిక తనిఖీలు, విపక్ష నేతపై విమర్శలు వంటివి చేస్తున్నారు. జగన్ ను తిడితే తమ పదవి పదిలంగా ఉంటుందని భావించి కొందరు అలా మాట్లాడుతున్నారు. కానీ చంద్రబాబుకు అన్నీ తెలుసు. ఏ మంత్రి పనితీరు ఎలా ఉందో? ఇప్పటి వరకూ జిల్లాల్లో వారు చేసిన పనులతో పాటు శాఖల్లో తీసుకున్న నిర్ణయాలను కూడా ప్రత్యేకించి నివేదిక తెప్పించుకున్న చంద్రబాబు అందుకు తగినట్లు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పుడే వేటు వేయకపోతే ఇక భవిష్యత్ లో పార్టీతో పాటు ప్రభుత్వం కూడా ప్రజల్లో కూడా చులకన అయ్యే ప్రమాదం ఉందని భావించినచంద్రబాబు ఈ మేరకు కఠిన నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# జగన్ ఎందుకిలా...

విజయవాడ, ఫిబ్రవరి 25, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని ఖచ్చితంగా చెబుతున్నారు. ఆయనతో పాటు పది మంది ఎమ్మెల్యేలు కూడా సభకు హాజరు అయ్యే ఛాన్స్ లేదు. గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల్లో కొత్తగా గెలిచిన వారు కూడా ఉన్నారు. వారికి కూడా తాము సభకు వెళ్లి తమ నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించాలని ఉంటుంది. జగన్ హుకుం కారణంగా వారు అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినేతగా ఆయన సభకు దూరంగా ఉండవచ్చు. అంతే తప్ప మొత్తం వైసీపీ ఎమ్మెల్యేలను ఆపే హక్కు ఎక్కడిది అని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెంబరు వల్లనే తాము ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ దానిని పట్టుకుని వేలాడితే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. సభకు వెళ్లాలి. అవమానాలు భరించాలి. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు దాదాపు మూడున్నరేళ్ల పాటు సభకు రాలేదా? అని ప్రశ్నిస్తున్నారు. అవమానాలు భరించాలని, అప్పుడే మరింత సానుభూతి పెరుగుతుందని చెబుతున్నప్పటికీ జగన్ తన చెవులకు ఎక్కించుకోవడం లేదని వైసీపీ నేతలే చెబుతున్నారు. అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ శాసనమండలి విషయంలో మాత్రం అలాంటి షరతులు ఉంచలేదు. అక్కడ తమ పార్టీ బలం ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీలు సభకు హాజరవుతున్నారు. అవమానకరమైన మాటలు వినాల్సి వస్తుంది. సెటైర్లు చెవిన పడతాయి. జగన్ కు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ ఇచ్చిన సమయంలో ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు. అదే సమయంలో అధికార పార్టీపై కూడా విమర్శలు చేయవచ్చు. అంతే తప్ప తనకు అధికారం ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేస్తే ఎవరికి నష్టం అని నిలదీస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లినా సభలో వేసే ప్రశ్నలు రికార్డవుతాయి. అవి పదికాలం పాటు గుర్తిండిపోతాయి. సభకు వెళ్లినంత మాత్రాన జగన్ గౌరవానికి భంగం కలిగించేందుకు ఎవరూ ప్రయత్నించరు. ఒకవేళ ప్రయత్నించినా వారిని ప్రజలు చీత్కరించుకుంటారు. గత శాసనసభలో అలా వ్యవహరించిన వారిని ప్రజలు ఓడించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అందులోనూ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. టీడీపీ కూటమి ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి కీలక అంశాలున్నాయి. వీటిపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు వచ్చిన అవకాశాన్ని చేజేతులా జగన్ చేజార్చుకుంటున్నారని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. బయట ఎంత మొత్తుకున్నా, మీడియా సమావేశాలు పెట్టి విమర్శలు చేసినా ఫలితం లేదు. ప్రజా సమస్యలకు రెస్పాన్స్ రావాలంటే సభకు వెళ్లాలని పలువురు వైసీపీ సీనియర్ నేతలు కూడా చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం పట్టించుకోవడం లేదు. బెంగళూరులో కూర్చుని శాసనసభ సమావేశాలు ప్రత్యక్ష ప్రసారాలను చూస్తారేమో. మరి జగన్ ఇకనైనా ఆలోచనను మార్చుకుని సభకు రావాలని వైసీపీ క్యాడర్ కూడా కోరుతుంది.

మండలి సెంట్రిక్ గా రాజకీ?యం

సమావేశాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరుపై ఫుల్ క్లారిటీ వచ్చింది. ఈరోజు సభకు హాజరయ్యారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి శాసనసభకు వచ్చారు. అప్పటికే గవర్నర్ ప్రసంగం కొనసాగుతోంది. ఈ క్రమంలో అక్కడికి దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని సైతం బహిష్కరించి బయటికి వచ్చేశారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభలో అడుగు పెట్టమని తెలిసి చెప్పారు. అయితే బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరవుతారని అంతా భావించారు. దానిపై కూడా ఫుల్ క్లారిటీ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. కూటమి ప్రభుత్వానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచన లేదని.. అందుకే శాశ్వతంగా శాసనసభ సమావేశాలను బహిష్కరిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు జగన్. 2029 ఎన్నికల వరకు బయట జనాల్లో సమస్యలపై పోరాటం చేద్దామని చెప్పుకొచ్చారు.అయితే శాసనమండలిలో వైసిపి సభ్యులు హాజరవుతారని ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. వాస్తవానికి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత శాసనసభకు వచ్చారు జగన్. పులివెందుల శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. తరువాత ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న సాకుతో సభకు హాజరు కాలేదు. ఈరోజు మాత్రం బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో హాజరవుతారని అంతా భావించారు. అందరూ భావించినట్టే జగన్ శాసనసభ సమావేశాలకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించి బయటకు వెళ్ళిపోయారు. ఇకనుంచి ఎమ్మెల్యేలు ఎవరు శాసనసభ సమావేశాలకు హాజరు కారని.. ఎమ్మెల్సీలు మాత్రం శాసనమండలి సమావేశాలకు హాజరవుతారని ఫుల్ క్లారిటీ ఇచ్చారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ 30 మంది వరకు ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలిలో ఆ పార్టీ దే ఎక్కువ బలం. వాస్తవానికి 45 మంది వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీలు ఉండేవారు. ఎన్నికల కు ముందు ఓ నలుగురు పార్టీకి దూరమయ్యారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఓ ఆరేడుగురు పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎమ్మెల్సీ పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వారి రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోసేన్ రాజు మండలి చైర్మన్ గా ఉండడంతో ఆయన ఈ రాజీనామాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. అయితే మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉండడంతో దానిని వేదికగా చేసుకుని రాజకీయాలు చేయాలని జగన్ భావిస్తున్నారు.బొత్స సారధ్యంలో.. శాసనమండలిలో వైసిపి పక్ష నేతగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఉన్నారు. మండలిలో ఆయనకు విపక్ష నేత హోదా ఉంది. అది క్యాబినెట్ తో సమానం. మరోవైపు శాసనమండలి చైర్మన్ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. దీంతో శాసనమండలి సమావేశాలకు వైసీపీ సభ్యులు హాజరుకావాలని జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. బొత్స నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించాలని ఎమ్మెల్సీలకు ఆదేశించారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికి అయితే తాను తప్పుకొని ఆ బాధ్యతలను బొత్సకు అప్పగించారు. బయట ఉండి ప్రభుత్వంపై యుద్ధం చేస్తానని.. కానీ మండలి వేదికగా చేసుకుని ప్రభుత్వంపై యుద్ధం చేసే బాధ్యతను బొత్సకు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి.

# క్యూ ఆర్ కోడ్ తో రేషన్

కాకినాడ, ఫిబ్రవరి 25,కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. వచ్చే నెల నుంచి కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. వీటిని క్యూ. వాస్తవానికి ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతూ వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత తొమ్మిది నెలలుగా అదిగో ఇదిగో అంటూ ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్చి నుంచి కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది.అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులుజారీ చేస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏటా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టారు. అయితే అది తొలి నాలుగేళ్లకు మాత్రమే పరిమితం అయింది. గత ఏడాదిన్నరగా కొత్త కార్డుల జారీ అనేది లేకుండా పోయింది. వాస్తవానికి సంక్రాంతి నాటికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నాహాలు చేసింది. కార్డులను క్యూఆర్ కోడ్ తో ఉండేలా.. ప్రత్యేక రంగుతో రూపొందించింది. కానీ అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప జారీ ప్రక్రియ మాత్రం ప్రారంభం కాలేదు. దీనిపై విమర్శలు వస్తున్న క్రమంలో ప్రభుత్వం మార్చి నుంచి ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.తాజాగా రేషన్ కార్డుల జారీ పై మాట్లాడారు మంత్రి నాదెండ్ల మనోహర్. మార్చి నుంచి క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. మార్పులకు, చేర్పులకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ ప్రక్రియ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన నేపథ్యంలో వచ్చేనెల నుంచి ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పట్టాలెక్కే అవకాశం ఉంది. అయితే ఇది వరకే మంత్రి నారా లోకేష్ స్పందించారు. క్యూఆర్ కోడ్ తోనే రేషన్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన ప్రకటించారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి 48 లక్షల తెల్ల రేషన్ కార్డులుఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆహార భద్రత చట్టం కింద జారీ చేసినవి. ఈ కార్డులకు మాత్రమే కేంద్రం ఉచితంగా బియ్యం, తక్కువ ధరకు కందిపప్పు, పంచదారతో పాటు ఇతర సరుకులు అందిస్తోంది. మిగిలిన కార్డులను రాష్ట్ర ప్రభుత్వం రాసన్ సరుకులు అందిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. కోడ్ ముగిసిన వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం

గుంటూరు, ఫిబ్రవరి 25, ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి.ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది.

వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామందికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం.

అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపడంతో పాటు కమ్మ సామాజిక వర్గానికి అండగా నిలిచారన్న అంశం ముఖ్యం. దానిని గుర్తించిన జగన్మోహన్ రెడ్డి వల్లభనేని వంశీని పరామర్శించారు. అటు తన వెంట కొడాలి నానితో పాటు దేవినేని అవినాష్ ను పెట్టుకున్నారు. చంద్రబాబు,తన కుమారుడు ఎదగాలన్న కోణంలోనే ఆలోచిస్తున్నారని.. కమ్మ సామాజిక వర్గంలో ఇతర నేతల ఎదుగుదల వారికి ఇష్టం లేదని వ్యాఖ్యానించారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇదంతా కమ్మ సామాజిక వర్గం మద్దతు కోసమేనని ప్రచారం నడుస్తోంది. మద్దతు తెలపక పోయినా పర్వాలేదు కానీ.. కమ్మ సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని శత్రువుగా చూడకుండా చేయాలన్నదే జగన్ ప్లాన్ గా తెలుస్తోంది.

మరి ఆ ప్రయత్నం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# జనసేన గూటికి దువ్వాడ వాణి

విజయనగరం, ఫిబ్రవరి 25, దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి జనసేనలో చేరతారా? ఆ ప్రయత్నాల్లో ఉన్నారా? జనసేన అగ్ర నేతలతో టచ్ లోకి వెళ్లారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దీనిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. దువ్వాడ వాణి ప్రస్తుతం టెక్కలి జడ్పిటిసిగా ఉన్నారు. ఆ పార్టీ మహిళా నేతగా కొనసాగుతున్నారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆమె జనసేనలోకి వెళ్తారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్ వ్యవహార శైలి హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. గత కొద్ది నెలల కిందట దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం రచ్చకు దారితీసింది. భార్య వాణి తో పాటు పిల్లలు దువ్వాడ ఇంటివద్ద ఆందోళనకు దిగారు. కొత్త ఇంటిని తమ పేరున రాయాలని డిమాండ్ చేశారు. అదో సీరియల్ ఎపిసోడ్ లా నడిచింది. అయితే చివరకు దువ్వాడ శ్రీనివాస్ తన సన్నిహితురాలు మాధురికి ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో ఈ ఎపిసోడ్ ముగిసింది.ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి వ్యాపార రంగంలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు. మరోవైపు రాజకీయ రంగంలో కూడా కొనసాగుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ బలమైన వాయిస్ వినిపిస్తున్నారు. అయితే దువ్వాడ శ్రీనివాసులు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని దువ్వాడ వాణి కోరుతూ వచ్చారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం వినలేదు. దానికి సమ్మతించలేదు. అందుకే దువ్వాడ వాణి జనసేనలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. ఆమెకు బలమైన రాజకీయ నేపథ్యం ఉంది. ఆమె తండ్రి సంపతి రావు రాఘవరావు ఎంపీపీగా వ్యవహరించారు. ఆయన అల్లుడిగా రాజకీయాల్లోకి వచ్చారు దువ్వాడ శ్రీనివాస్. గతంలో దువ్వాడ వాణి టెక్కలి ఎంపీపీగా, జడ్పిటిసి గా కూడా వ్యవహరించారు. సమకాలిన రాజకీయ అంశాలపై మంచి అవగాహన ఉంది. అందుకే ఆమె జనసేన లో చేరతారని తెలుస్తోంది.2024 ఎన్నికలకు ముందు దువ్వాడ వాణిని)టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు జగన్మోహన్ రెడ్డి. కుటుంబంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో దువ్వాడ శ్రీనివాస్ అప్పట్లో తప్పుకున్నారు. అతని బదులు భార్య వాణికి ఇన్చార్జ్ పోస్ట్ ఇచ్చారు. కానీ సరిగ్గా ఎన్నికలకు ముందు టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ పేరును ప్రకటించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు దువ్వాడ వాణి. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు కలుగజేసుకోవడంతో శాంతించారు. అయితే మొన్న భర్తతో జరిగిన వివాదం నేపథ్యంలో దువ్వాడ వాణి ఎన్నికల్లో టిడిపికి మద్దతు తెలిపారని శ్రీనివాస్ ఆరోపించారు.

ఇప్పటికీ దువ్వెల మాధురి అదే మాట చెబుతున్నారు. టెక్కలిలో దువ్వాడ వాణి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారని ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో దువ్వాడ శ్రీనివాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే దువ్వాడ వాణికి అవకాశం లేకుండా పోతుంది. దువ్వాడ శ్రీనివాస్ తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలంటే దువ్వాడ వాణి జనసేన లో చేరాలని డిసైడ్ అయ్యారని తెలుస్తోంది. అటు బలమైన సామాజిక వర్గం, ఆపై రాజకీయ అనుభవం ఉండడంతో వాణిని జనసేనలోకి తీసుకునేందుకు నాయకత్వం సైతం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది

. అయితే త్వరలో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అప్పట్లో దువ్వాడ శ్రీనివాస్ ప్రజారాజ్యం పార్టీలో పనిచేశారు. అప్పట్లో భర్త వెంట దువ్వాడ వాణి కూడా పిఆర్పి లో చేరారు. మెగా కుటుంబంతో ఉన్న సంబంధాల దృష్ట్యా జనసేనలో చేరడమే మేలని వాణి సైతం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి

## -నేడు వారి వర్ధంతి

పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి. (కాదంబిని గంగూలీ కూడా అదే సంవత్సరం అనగా 1886 లో ఆనందీబాయి తర్వాత పట్టాపొందారు.) ఈ గుర్తింపు పొందిన మొదటి హిందూ మహిళ కూడా ఈమే. అమెరికాలో అడుగుపెట్టిన తొలి హిందూ మహిళ కూడా ఈమేనని భావించబడుతున్నది. ఈమె జన్మదినాన్ని పురస్కరించుకొని 2018 లో గూగుల్ తన డూడుల్ ని పెట్టింది .ఆనందీబాయి పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈమెకు తల్లితండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకుంది. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టాడు." సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలనుకుంటుందో వెల్లడించింది. అనందీబాయి ఆమెభర్త అనుభవించిన హింస గురించి తన ఉపన్యాసంలో వివరించింది. భారతదేశంలో హిందూ మహిళావైద్యురాళ్ల అవసరం గురించి వివరించింది. అలాగే ఆమె భారతదేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించింది. అయితే తాను క్రైస్తవమతాన్ని స్వీకరించనని మాత్రం వత్తిపలికింది. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు అందుకున్నది. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపాడు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్ళింది. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్యవిద్యాభ్యాసానికి అమెరికాలో కాలు పెట్టిందిఆమె తీవ్ర ఆరోగ్యసమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నతవిద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ ఎగ్జాంస్ వ్రాసింది. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది.భారతదేశానికి తిరుగుప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకాలో ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్సచేడానికి నిరాకరించడానికి కారణం ఆమె " బ్రౌన్ వుమన్ " (సాధారణంగా భారతీయులను బ్రౌన్ ప్రజలు అంటారు ) కావడమే. 1886 చివరిభాగంలో, ఆనందిబాయి భారతదేశానికి తిరిగివచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమెను కొల్హాపూర్ సంస్థానానికి చెందిన వైద్యురాలిగా నియమించింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్యశాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించిందికలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధపడింది. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్యనిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్సచేయడానికి నిరాకరించాడు. భారతదేశానికి తిరిగివచ్చిన ఒక్క సంవత్సరంలోపుగానే ఆమె ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరు.ప్రాయంలో అకాలమరణం చెందారు.

# మళ్లీ తెరపైకి త్రిభాషా సూత్రం.. ఉద్యమం

కేంద్ర ప్రభుత్వం బలవంతంగా త్రిభాషా సూత్రం కింద హిందీ భాషను అమలులోకి తీసుకురావాలన్న ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో అమలు చేయడానికి ప్రయత్నించడాన్ని మొదటినుంచి ఆ రాష్ట్రం వ్యతిరేకిస్తున్న చరిత్ర ఉంది. హిందీ వ్యతిరేక ఉద్యమాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. కొన్ని వేలమంది అరెస్టు అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఈ వివాదం తెరపైకి వచ్చింది.

హిందీని అంగీకరించే రాష్ట్రాలు తమ మాతృభాషను కోల్పోతాయని, అవసరమైతే తమ రాష్ట్రం భాషా యుద్ధానికి సిద్ధంగా ఉందని తమిళనాడు డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేయడం కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదం రాజుకుంటోంది. జాతీయ విద్యా విధానాన్ని పూర్తిగా స్వీకరించకపోతే, ప్రస్తుతం అమలవుతున్న సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) కింద రాష్ట్రానికి దాదాపు రూ. 2400 కోట్ల నిధులు కేటాయించడం కుదరదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెగేసి చెప్పడం మళ్లీ హిందీ వ్యతిరేక ఉద్యమానికి సన్నాహాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇది మీ సొంతడబ్బు కాదని, పన్నుల వికేంద్రీకరణనుండి తమ రాష్ట్రానికి రావలసిన డబ్బు వాటా మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఎత్తిచూపారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మీరు (బిజెపి) మమ్మల్ని బెదిరించాలని అనుకుంటే అది తమిళనాడులో ఎప్పటికీ జరగదు" అని చెన్నైలో డిఎంకె సారథ్యంలో జరిగిన నిరసన ర్యాలీలో స్టాలిన్ హెచ్చరించారు. ఇది ద్రావిడ భూమి, పెరియార్ భూమి? అని బిజెపికి గుర్తు చేస్తూ.. గతసారి మీరు తమిళ ప్రజల హక్కులను హరించడానికి ప్రయత్నించినప్పుడు వారు 'గోబ్యాక్ మోడీ' అని ఉద్యమించారు. మీరు మళ్లీ ప్రయత్నిస్తే ఈసారి 'గో అవుట్ మోడీ' అన్న నిరసనలతో మిమ్మల్ని వెనక్కు పంపడానికి భారీ ఎత్తున ఆందోళన లేవడం తథ్యం' అని హెచ్చరించారు. ఉదయనిధి స్టాలిన్ హిందీని అంగీకరించడంపై ఎదురయ్యే అనర్థాలను తెలియజేస్తూ అనేక రాష్ట్రాలు తమ మాతృభాషలను కోల్పోతున్నాయని ఉదాహరణగా భోజ్‌పురి, బీహార్, హర్యానీ భాషలు హిందీ చొరబాటుతో దాదాపు అంతరించాయని వివరించారు. త్రిభాషా సూత్రంపై దక్షిణాది రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య చాలా కాలంగా వివాదం ఉంటోంది.

ఐదేళ్ల క్రితం కేంద్రం కొత్త విద్యావిధానాన్ని ప్రకటించింది. అప్పటినుంచి ఈ వివాదం మరింత వైరుధ్యంగా పెరిగింది. ఈ కొత్త విద్యావిధానం కింద విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలను నేర్చుకోవలసి వస్తుంది. వీటిలో హిందీ ఒకటి. గత వారం వారణాసిలో కేంద్ర విద్యామంత్రి ప్రధాన్ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రత్యేకించి రాజకీయ ప్రయోజనాల కారణంగా ఈ విధానాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు.

వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని హిందీభాష చిచ్చును రగిలించి తమిళనాడును రాజకీయంగా చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలన్నది బిజెపి ఎత్తుగడ. చారిత్రకంగా చూస్తే తమిళ ఓటర్లు బిజెపికి దూరంగానే ఉంటున్నారు. 2016లో మొత్తం 234 సీట్లలో బిజెపి పోటీచేసినా ఒక్కస్థానం కూడా దక్కలేదు. 2021లో కేవలం 20 స్థానాల్లో మాత్రమే పోటీ చేసినా, నాలుగు మాత్రమే గెల్చుకుంది. లోక్‌సభ ఎన్నికల రికార్డు చూసినా అధ్వానమే. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా సున్నాయే వచ్చింది. తమిళనాడు చారిత్రాత్మకంగా 'ద్విభాషా' విధానాన్ని కలిగి ఉంది. అంటే తమిళం, ఆంగ్ల భాషలను బోధిస్తుంది. 20వ శతాబ్దం ప్రారంభం నుంచి దక్షిణ భారత రాష్ట్రం తమిళనాడులో (గతంలో మద్రాస్ రాష్ట్రం, మద్రాస్ ప్రెసెడెన్సీలో భాగం) హిందీ వ్యతిరేక ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. 1937లో సి. రాజగోపాలాచారి నేతృత్వంలోని మొదటి భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) ప్రభుత్వం మద్రాస్ ప్రెసిడెన్సీ పాఠశాలల్లో హిందీబోధన తప్పనిసరి చేయాలని ప్రయత్నించింది. దీనికి పెరియార్ ఇవి రామస్వామి, సోమసుందర భారతీయార్, ప్రతిపక్ష జస్టిస్ పార్టీనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మూడేళ్ల పాటు సాగిన ఉద్యమాలలో 1198 మంది అరెస్టు కాగా, ఇద్దరు మరణించారు. 1940లో తప్పనిసరి హిందీ విద్యాబోధనను ఉపసంహరించుకున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, 1950 జనవరి 25న కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత అనేక హిందీయేతర రాష్ట్రాలు హిందీని ఏకైక అధికార భాష గా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాయి. అప్పటి మద్రాస్ రాష్ట్రంలో డిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం) నేతృత్వంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సాగింది. 1965 జనవరిలో విద్యార్థుల మద్దతుతో హిందీ వ్యతిరేక ఉద్యమం హింసాత్మక సంఘటనలతో రెండు నెలల పాటు సాగింది. పారా మిలిటరీ ప్రమేయంతో ఇద్దరు పోలీసులతో సహా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హిందీయేతర రాష్ట్రాలు కోరుకున్నంత కాలం ఇంగ్లీష్ అధికారిక భాషగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. దీంతో అల్లర్లు, విద్యార్థుల ఆందోళనలు సద్దు మణిగాయి. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వం అధికారిక భాషల చట్టాన్ని సవరించింది. ద్విభాషా విధానాన్ని నిర్ధారించింది. 1968, 1986లో కూడా హిందీ వ్యతిరేక ఉద్యమాలు జరిగాయి. హిందీ భాష తప్పనిసరి అని కేంద్ర ప్రకటిస్తున్నప్పుడెల్లా దాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడులో ఉద్యమాలు సాగుతుండడం పరిపాటి అవుతోంది. దీనిపై లేనిపోని రాద్ధాంతాలకు పోకుండా దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం ఫెడరల్ స్ఫూర్తిని గౌరవించినట్టు అవుతుంది.

# ఒబేసిటీ నియంత్రణ కోసం 10 మంది నామినేట్ చేసిన ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25, (న్యూస్ పల్స్) ఒబేసిటీ(ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు. అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్‌ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. "నిన్నటి మన్‌కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరాటాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను" ప్రధాని మోదీ ట్వీట్‌చేశారు. అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్‌పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా(దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మనూ భాకర్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్‌లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలెకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు. ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది. ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది. అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో.

# ఏడాది ముందే నుంచి ఎన్నికల హడావిడి

చెన్నై, ఫిబ్రవరి 25, (న్యూస్ పల్స్) తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్? ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో? డీఎంకే ని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దాన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. 90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి. ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నటుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు.. అయినా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో డీఎంకె కూటమికి కమలహాసన్ మద్దతు ఇచ్చారు.. డీఎంకే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. కమల్ హాసన్ కు డీఎంకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. త్వరలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో తొలి స్థానం కమల్ కు ఇచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.. దీంతో డీఎంకేకి కమలహాసన్ దగ్గరగా ఉండడం అనేది క్లారిటీగా ఉన్న అంశం. ఇక నటుడు రజనీకాంత్ ఒకప్పుడు డిఎంకెకి మద్దతు ఇవ్వడం ఆ తర్వాత తాను వేసిన ఓటు ద్వారా ఏటీఎం కేకే మద్దతుగా ఉన్నానన్న సంకేతాలు ఇవ్వడం ఒకసారి తీవ్రంగా చర్చ జరిగింది. రెండింటికి మించి ప్రధాని నరేంద్ర మోడీతో రజనీకాంత్ కు మంచి సాన్నిహిత్యం ఉంది. ప్రస్తుతం తమిళనాడులో జయలలిత మరణం తర్వాత మూడు ముక్కలుగా చీలిపోయిన ఏడిఎంకేని ఒక తాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేసి ఎలాగైనా తమిళనాడులో అధికారం దక్కించుకోవాలనేది బిజెపి వ్యూహంగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా రజనీకాంత్ జయలలిత నివాసానికి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జయంతి సందర్భంగా వెళ్లారని చెబుతున్నా.. జయలలిత భౌతికంగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇంటికి వెళ్ళని రజనీకాంత్ ఇప్పుడు వెళ్లడం.. జయలలిత మేనకోడలితో మాట్లాడి జయలలితకు నివాళులర్పించడం అనేది ప్రస్తుతం రాజకీయంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. బిజెపి వేసుకున్న ప్లాన్ లో భాగంగా ఏడిఎంకేలో వివాదాలను దూరం చేసి అందర్నీ కలిపి బిజెపికి కలిసోచ్చేలా రజనీకాంత్ వ్యవహరిస్తున్నారా..? అన్న చర్చ కూడా జరుగుతోంది. డీఎంకేకి సినీ పరిశ్రమ నుంచి కమలహాసన్.. ఇక నటుడు విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసుకోగా.. రజినీకాంత్ ను ఏడీఎంకే అనుకూలంగా మార్చుకుంటుందన్న డిస్కషన్ కూడా జరుగుతుంది.. తమిళనాడులో ముగ్గురు బడా సినీ హీరోలు తలోదిక్కుగా ఉంటున్న తాజా పరిణామాలు ఇటు తమిళనాడులో.. అటు జాతీయ రాజకీయాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.

# విద్యుత్ షాక్ తో నలుగురు మృతి

గుంటూరు పెదకాకాని కాళీ గార్డెన్స్ లోని గోశాల సంపులో ప్రమాదం జరిగింది. పూడికతీత పనుల్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి నలుగురు మృతి చెందారు. పెదకాకాని లోని శ్రీ కాళీ వనాశ్రమ గోశాల వద్ద దారుణం జరిగింది. గోశాల సంపులో పూడికతీత పనుల్లో పాల్గొన్న ముగ్గురు కూలీలు,ఒక రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. ఈ సంఘటనతో మృతుల కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించటం స్థానికులను కదిలించింది. ఘటనాస్తలానికి చేరుకుని ఎస్పీ సతీష్ కుమార్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోశాలలోని సంపును క్లీన్ చేయటం అనేది రెగ్యులర్గా జరుగుతుందని తెలిపారు. కానీ మోటారు రిపేరు రావటంతో సంపులోకి దిగిన యువకుడికి షాక్ తగలటంతో ఒకరిని కాపాడేందుకు ఒక్కొక్కరుగా షాక్ తగిలి చనిపోయారని వివరించారు. ఈ మృతుల్లో ముగ్గురు తెనాలికి చెందిన వారని,ఒకరు సత్తెనపల్లి కి చెందిన వ్యక్తని తెలిపారు.

# చివరి దశకు కుంభమేళ



లక్నో, ఫిబ్రవరి 25, (న్యూస్ పల్స్) ప్రయాగ్ రాజ్ కుంభమేళ ప్రస్తుతం భక్తజన సంద్రంగా మారింది. ప్రతి రోజు ఫిబ్రవరి 26న మహా శివరాత్రి వేళ చివరి షాహిస్నానం ఉండనుంది. ఈ క్రమంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అంతేకాకుండా.. త్రివేణి సంగమం పుణ్యస్నానాలకు వస్తున్న భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా యూపీ సర్కారు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 144 ఏళ్ల తర్వాత ఏర్పడిన కుంభమేళ కావడంతో భక్తులు ఎలాగైన పుణ్యస్నానాలు ఆచరించాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం కుంభమేళ చివరి దశకు చేరుకుంది. కుంభమేళకు ఇప్పటి వరకు దేశజనాభాలో సగం మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సర్కారు ప్రకటించింది. అంతే కాకుండా.. ఈసారి కుంభమేళ దాదాపుగా.. 60 కోట్ల మంది దాటి పోయేందుకు కూడా ఆస్కారం ఉందని అధికారులు చెబుతున్నారుఈ క్రమంలో ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ కు కుంభమేళకు ఎలాగైన వెళ్లి దర్శనం చేసుకొవాలని భక్తులు భావిస్తున్నారు. దీనికోసం ఇండియన్ రైల్వేస్ కోసం ప్రత్యేకంగా కుంభమేళకు రైళ్లను నడిపిస్తుంది. అంతే కాకుండా.. కుంభమేళ చివరి రెండు రోజుల్లో కూడా భారీగా రైళ్లను నడుపనున్నట్లు తెలిపింది. మరొవైపు.. కుంభమళలో ఇతర రైళ్లను నిలిపివేసినట్లు ఇండియన్ రైల్వేస్ ఒక ప్రకటన విడుదల చేసింది. మొత్తంగా భక్తులు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా.. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మొత్తండా ప్రయాగ్ రాజ్ కుంభమేళకు ఇప్పటి వరకు.. రాజకీయ ప్రముఖులతో పాటు, సెలబ్రీటీలు కూడా దర్శనాలకు పొటేత్తారు. మొత్తంగా కుంభమేళ షాహి స్నానాలకు మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో భారీగా భక్తులు తరలి వస్తున్నారు.

# కొమురవెల్లిలో శివరాత్రి శోభ

**ప్రజాబలం ప్రతినిధి** కొమురవెల్లి తెలంగాణ జానపద సంస్కృతి, సంప్రదాయంనికి పుట్టినిల్లుగా విరాజిల్లుతు కొండసారికాల్లో వెలసిన కోరమిసల మల్లన్న భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్నది కొమురవెల్లి క్షేత్రం.

మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 26 అర్ధరాత్రి ఆలయ సంప్రదాయం ప్రకారం లింగోధ్భవ కాలంలో మల్లన్న గర్భగుడిలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు ఆలయ అర్చకులు .అదే సమయాన ఆలయ తోటబావి ప్రాగణంలో ఒగ్గుపూజరులచే(యాదవులు) పసుపు, కుంకుమ, తెల్లపిండి, పచ్చపిండి,సున్నేరు పంచారంగులతో స్వామివారి పెద్దపట్నన్ని 41 వరుసలతో ఏర్పాటు చేస్తారు.

మహాశివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా కొమురవెల్లి మల్లన్న ఆలయానికి తెలంగాణ జిల్లాల నుండి కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు స్వామివారి దర్శనం, వసతి సౌకర్యం, ప్రసాదాల లభ్యత లేకుండా ,శివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి వసతి, క్యూ లైన్లో ఇబ్బందులు,పార్కింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు భక్తులు పెద్దపట్నాన్ని చూడడానికి వీలుగా ఏర్పాట్లు పూర్తి చేశామని అలాగే మంగళవారం అర్ధరాత్రి నిర్వహించే పెద్దపట్నానికి కావలసిన అన్ని ఏర్పాట్లు ఒగ్గుపూజరుల సహాయంతో చేశామని ,ప్రభుత్వ శాఖల అధికారులు,పోలీసుల సహకారంతో మహాఘట్టమైన పెద్దపట్నం వద్ద ఎలాంటి అసౌకర్యం ,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, ఆలయ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వారు ఆలయ అధికారులు తెలిపారు.

# అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం..

## ఐదుగురు భక్తుల మృతి

అన్నమయ్య జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. ఏనుగుల దాడిలో ఐదుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. శివరాత్రిని పురస్కరించుకొని వై.కోటకు చెందిన భక్తులు ఆలయానికి వెళుతుండగా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద ఏనుగుల మంద వారిపై దాడి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది

# తాగి.. ఊగి..నడి రోడ్డుపై తైతక్కలాడి..

### మహిళా హోంగార్డుపై దాడి చేసిన మందుభామ
### మద్యం మత్తులో యువతి హల్చల్
### మూవీ ఆర్టిస్టు మేకల సరితపై మధురానగర్ పోలీసుస్టేషన్ లో కేసు నమోదు

యువతి మందేసిన మైకంలో నడిరోడ్డుపై చిందులేసింది. తాగి ఊగి రోడ్డుపై తైతక్కలాడింది. మూవీ ఆర్టిస్టు మేకల సరిత మధురానగర్ లోని మెయిన్ రోడ్డుపై పోలీసులకు చుక్కలు చూపించింది. మద్యం తలకెక్కిన మైకంలో చరణ్ అనే వ్యక్తిని దుర్భాషపడింది. అటుగా వెళ్ళేవారిని వదలకుండా విరుచుకుపడింది. అడ్డుకునేందుకు యత్నించిన పోలీసుల విధుల్ని ఆటంకపర్చింది. న్యూసెన్స్ సృష్టించి వీరంగం చేసింది. అడ్డుకునేందుకు యత్నించిన మహిళా హోంగార్డ్ పై సైతం దాడి చేసింది. మూవి ఆర్టిస్టు సరిత ప్రవర్తనతో పోలీసులు విసిగిపోయి.. ఆమె భర్త రాజేష్ కు ఫోన్ చేసి పిలిపించి అప్పగించారు. మద్యం మత్తులో వీరంగం చేస్తున్న ఆమెని ఇంటికి తీసుకెళ్ళాలని భర్త రాజేష్ కు సూచించారు. సరిత పై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# తలనొప్పిగా మారుతున్న రాజా సింగ్



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంట్రవర్సీ స్టేట్మెంట్లతో రాష్ట్ర బీజేపీ ప్రతిష్టని మరింత మసకబారుస్తున్నారని ఆ పార్టీ వర్గాలు లబోదిబో మంటున్నాయి. రాజాసింగ్‌ను పార్టీ నుంచి తప్పించాలని చూస్తున్నారన్న అనుమానం వచ్చే లోపే ఆయన మరో బాంబ్ పేల్చేస్తున్నారు. పార్టీ కార్యకలాపాలకు రాజసింగ్ తనకి తానుగా దూరంగా ఉంటున్నారని అనుకునే లోపే ఆ బీజేపీ కార్యక్రమాలపై, రాష్ట్ర నాయకత్వ తీరుపై ఆయన దుమ్మెత్తి పోస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ బతికేస్తా అంటూనే ఆ పార్టీ నేతలపై విరుచుకుపడుతున్నారు. చిల్లర రాజకీయాలకు దూరంగా వెళ్లి నా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకుంటానని చెప్తూనే.. ఆ పార్టీ ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడతారన్నట్టు రాజా సింగ్ చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం తేలు కుట్టిన దొంగలా మిగిలిపోతుంది. ప్రతిసారి రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు, చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని రాష్ట్ర నేతలు రాజా సింగ్‌ను శత్రువులా చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. రాజాసింగ్ దూకుడుని అడ్డుకోలేకపోతున్న రాష్ట్ర నాయకత్వం ఆయనకు పార్టీ పరంగా పూర్తిస్థాయిలో చెక్ పెట్టేయాలనే యోచనలో ఉందంట. ఆ క్రమంలో రాజాసింగ్ పార్టీలో ఉన్నా లేకున్న ఒకటే అన్న భావనలో రాష్ట్ర నాయకత్వం ఉందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ సంస్థాగతంగా జరుగుతున్న పార్టీ వ్యవహారాలపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని.. అందుకే ఆయనకున్న సోషల్ మీడియా ఎకౌంట్లు కూడా నిషేధించారంటున్నారు. తాజాగా రాజాసింగ్ సోషల్ మీడియా ఖాతాపై మెటా నిషేధం విధించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలకు సంబంధించి ఆయన పోస్టు చేసిన వీడియోలను తొలగించింది. రాజాసింగ్ 2024వ సంవత్సరంలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేశారని ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక వెల్లడించిందిరాజాసింగ్ పాల్గొన్న రాజకీయ ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మతపరమైన ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, జాతీయ వాద ర్యాలీల వీడియోలను అధ్యయనం చేసి అవి ద్వేషపూరితమైనవని నిర్ధారించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను ఐటీ దిగ్గజ సంస్థ మెటా తొలగించింది. ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థల ఖాతాలను మెటా స్తంభింప చేసి, వారి పోస్టులను తొలగిస్తుంటుంది. ఫేస్‌బుక్ లో రాజాసింగ్ కు చెందిన 495 ద్వేషపూరిత ప్రసంగ వీడియోలు, యూట్యూబ్‌లో 211 వీడియోలను మెటా తొలగించింది.అయితే తనను, తన హిందుత్వవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోలేకే పార్టీలో కొన్ని పెద్ద తలకాయలు తన సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయించాయని రాజాసింగ్ ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో రాజా సింగ్ వర్సెస్ పార్టీ నాయకత్వం మధ్య పంచాయితీ మరింత పీక్ స్టేజ్ కి చేరిందనే చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు పార్టీలో రాజాసింగ్ ను పక్కన పెట్టాలని చూస్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరనేది ఇంట్రస్టింగ్ గా మారింది. అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటుకు ప్రజల్లోనూ మద్దతు పెరుగుతోంది. అంతేకాదు ఇటు పార్టీ వర్గాల్లోనూ మద్దతు పెరుగుతుండటంతో పార్టీలో ఇంకొందరు కూడా తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారా? అన్న చర్చ మొదలైందిరాజాసింగ్ పంచాయితీ పార్టీలో సంస్థాగతంగా రచ్చ రేపుతుంటే, మరోపక్క పార్టీ సంస్థగత ఎన్నికలు, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీలో మరింత హీట్ పెంచుతున్నాయి. ఒకవైపు పార్టీలో రాజాసింగ్ పంచాయితీని చక్కబెట్టలా..? సంస్థగత ఎన్నికలపై ఫోకస్ పెట్టాలా..? అధ్యక్ష రేసులో కొత్త పాత నేతల మధ్య నడుస్తున్న వార్‌ను చల్లార్చలా..? లేక జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టాలా అనేదానిపై అధిష్టానం తర్జన భర్జన పడుతోందంట. అలా బీజేపీలో ఎవరి గోల వారిది అన్నట్లు తయారైతే.. బీజేపీలోకి వలస వచ్చి పదవుల్లో ఉన్న నేతలు తమ వాయిస్ గట్టిగా వినిపిస్తున్నారు.కొత్త నేతలు పదవులకు పనికిరారా, ప్రచారానికి మాత్రమే పనికొస్తారా..? ఎన్నికల్లో సర్వ శక్తులు ఒడ్డి గెలిచాక ఇలాంటి అవమానాలకు గురి చేయడం సరికాదని, అయా నేతల వర్గాలు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు గెలిచామనే సంతృప్తి కన్నా పదవులకు అర్హులు కాదని నేతలు చేస్తున్న వాఖ్యలపై కొత్త నేతల అనుచరులు అసహనంతో కనిపిస్తున్నారు. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవడం తప్పు కాదని.. అయితే సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి బహిరంగంగా మాట్లాడమేంటని బీజేపీలో పుట్టి పెరిగిన నేతలపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు ఫైర్ అవుతున్నారు.తాజాగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, ఆయా జిల్లాల ఇన్చార్జి లు, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులతో సమావేశమైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ఒక్కొక్కరికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలపై అసహనం వ్యక్తం చేశారంట. ఎవరికి ఎవరూ బాస్‌లు కాదు.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంట. ఇదంతా చూస్తూ రాష్ట్ర కమల దళంలో జరుగుతున్న అంతర్గత, బహిరంగ కుమ్ములాటలకు అధిష్టానం ఇస్తున్న ట్రీట్మెంట్ లు ఏ మాత్రం సరిపోవడం లేదని కేడర్ పెదవి విరుస్తోంది. మరి ఎలాగైన రచ్చ గెలవాలని చూస్తున్న బీజేపీ ఇంటిని ఎప్పటికి చక్కపెట్టుకుంటుందో చూడాలి.

# ఇక ఆన్ లైన్ లోనే సీఎంఆర్ ఎఫ్ దరఖాస్తులు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** తెలంగాణలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గంలోని ప్రజల తరఫున ప్రభుత్వానికి సిఫారసు చేస్తారు. చాలా మంది అనారోగ్యం, దీర్ఘకాలిక సమస్యలకు చికిత్స పొందిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం కోసం దరఖాస్తు చేసుకుంటారు. ఇందుకు మీసేవ కేంద్రాలు లేదా మధ్యవర్తుల చుట్టూ తిరుగుతుంటారు. కానీ, ఏయే పత్రాలు కావాలి.. ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలిసి ఉంటే సులభంగా సాయం పొందవచ్చు.

దరఖాస్తు ప్రక్రియ:

తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

అధికారిక వెబ్‌సైట్: ద్వారా దరఖాస్తు చేయాలి.

కావాల్సిన డాక్యుమెంట్లు:

ఆధార్ కార్డ్: దరఖాస్తుదారుడి ఆధార్ కార్డ్ కాపీ (తప్పనిసరి).

ఫోటో: దరఖాస్తుదారుడి ఇటీవలి పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో.

ఆదాయ ధ్రువీకరణ పత్రం: ఒరిజినల్ ఇ?ఆదాయ సర్టిఫికేట్ లేదా తక్కువ ఆదాయం ఉన్నవారికి అర్హత ఉంటుంది.

బ్యాంక్ ఖాతా వివరాలు: దరఖాస్తుదారుడి బ్యాంక్ ఖాతా నంబర్, ఎఈూఅ కోడ్, బ్యాంక్ పేరు (సహాయం నేరుగా ఖాతాకు జమ చేయబడుతుంది).

వైద్య బిల్లులు (వైద్య సహాయం కోసం అయితే): ఒరిజినల్ మెడికల్ బిల్లులు లేదా ఆసుపత్రి నుంచి చికిత్సకు సంబంధించిన ఎస్టిమేట్.

డిశ్చార్జ్ సమ్మరీ (చికిత్స పూర్తయిన తర్వాత).

ఆధార్ కార్డ్ లేదా రేషన్ కార్డ్: కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉందని రుజువు చేయడానికి (ఐచ్ఛికం, కానీ అవసరమైతే అడగవచ్చు).

వైద్య సంబంధిత సర్టిఫికేట్: ప్రభుత్వ ఆసుపత్రి లేదా గుర్తింపు పొందిన ఆసుపత్రి నుంచి వైద్య సమస్యను వివరించే సర్టిఫికేట్.

ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ సిఫారసు లేఖ (ఐచ్ఛికం): కొన్ని సందర్భాల్లో స్థానిక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ నుంచి సిఫారసు లేఖ కావాల్సి ఉంటుంది.

అర్హత ప్రమాణాలు:

దరఖాస్తుదారుడు తెలంగాణ వాసి అయి ఉండాలి.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు (ఆ?కఔ) లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు (వైద్యం, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు వంటివి).

వైద్య సహాయం కోసం అయితే, క్యాన్సర్, గుండె శస్త్రచికిత్స, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వంటి పెద్ద వ్యాధులకు పరిమితం.

# ఏనుమాముల మార్కెట్ కు పోటెత్తిన మిర్చి- ధర పడిపోతుండటంతో రైతుల్లో దిగులు

**వరంగల్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు ఎర్ర బంగారం పోటెత్తింది. యార్డు మొత్తం మిర్చి బస్తాలతో నిండిపోయింది. సుమారు 80 వేల మిర్చి బస్తాలు మార్కెట్ కు వచ్చాయి. అయితే ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆసియాలోనే రెండో అతి పెద్ద మార్కెట్ గా పేరున్న వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం ఎరుపెక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకురాగా.. యార్డు మొత్తం బస్తాలతో నిండిపోయింది. వరుసగా శని, ఆదివారం రెండు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు రావడం, సోమవారం తిరిగి మార్కెట్ ఓపెన్ కావడంతో రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకొచ్చారువివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 వేల బస్తాలతో రైతులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాగా, యార్డు మొత్తం ఎర్ర బంగారంతో నిండిపోయింది. కాగా ఓ వైపు మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకు వస్తున్నా.. ఆశించిన స్థాయిలో రేటు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కు దేశీ మిర్చి, వండర్ హాట్, యూఎస్ 341, డీడీ, దీపిక ఇలా వివిధ రకాల మిర్చి వస్తుండగా, దేశీ మిర్చి మినహా మిగతా ఏ రకానికీ 20 వేల గరిష్ట ధర రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చి ధరలు రోజురోజుకు పడిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి, మార్కెట్ లో పలుకుతున్న ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులంతా కుమ్మక్కై మిర్చి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ ఎగుమతులు తగ్గడమే మిర్చి ధర పడిపోవడానికి కారణమని వ్యాపారులు చెబుతుండటం గమనార్హం. కాగా గతేడాది క్వింటా మిర్చి రూ.20 నుంచి 40 వేలు పలికింది.ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ధరలు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పంటలు సాగు చేస్తే మార్కెట్ లో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకే ధర కడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని మిర్చి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.కొంతమంది రైతులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక మిర్చి తగ్గువ రేటుకే అమ్ముకుంటుండగా, మరికొందరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చుట్టూ ఉన్న కోల్డ్ స్టోరేజీలు మిర్చి బస్తాలతో నిండిపోతున్నారు. కాగా గతేడాది కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో చాలా మంది వ్యాపారుల మిర్చి బస్తాలు కూడా కోల్డ్ స్టోరేజీల్లోనే మూల్గుతున్నాయి. ఇప్పటికే దాదాపు 10 లక్షల బస్తాలకుపైగా కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండగా, అందులో 90శాతానికిపైగా వ్యాపారులే కావడం గమనార్హం. ఇదిలాఉంటే ఈసారి కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో మిర్చి ధర పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. మున్ముందు మరింత ధర పతనం అయ్యే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు.వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

# రంగంలోకి ర్యాట్ హోల్ మైనర్స్...

**మహబూబ్ నగర్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం మార్గం ప్రమాద ఘటనలో చిక్కుకుపోయిన 8 మందిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే రెస్క్యూ ఆపరేషన్ లో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీ డీఆర్ఎఫ్, సింగరేణి బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని కాపాడేందుకు గత శనివారం అర్ధరాత్రి ఘటన స్థలానికి రక్షణ బృందాలు చేరుకున్నాయి. సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన వారిని బయటకు తీయడానికి ప్రయత్నాలను వేగవంతం చేశాయి.. మొత్తం సహాయక చర్యల్లో 24 మందితో కూడిన ఆర్మీ బృందం.. 130 మంది ఎన్డిఆర్ఎఫ్.. 24 మంది హైడ్రా బృందం.. 24 మందితో కూడిన సింగరేణి కాలరీస్ రెస్క్యూ టీమ్.. 120 మంది కూడిన ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నారు. అయితే మట్టి, నీరు సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తోంది.. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో ఈ ఘటన జరిగింది. అయితే ఇప్పటివరకు 13.5 కిలోమీటర్ల వరకు సహాయక బృందాలు వెళ్లాయి. అయితే ఇంకో అర కిలోమీటర్ వెళ్లడానికి నీరు, మట్టి అడ్డంకులు కల్పిస్తున్నాయి. ఈ అడ్డంకులను అధిగమించడానికి సహాయక బృందాలు చేయని ప్రయత్నం అంటూ లేదు. నీరు, మట్టి, బురదను తోడేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.. అయితే 200 మీటర్ల గ్యాప్ లోనే 8 మంది ఉన్నారని తెలుస్తోంది. పనులు జరుగుతున్న సమయంలో నీరు ఉధృతంగా రావడం వల్ల టన్నెల్ బోరింగ్ మిషన్ ఇప్పటికే 80 మీటర్లు వెనక్కి వచ్చినట్టు తెలుస్తోంది. టన్నెల్ మిషన్ రావడం వల్ల దాదాపు 200 మీటర్లలో గ్యాప్ ఏర్పడింది. ఆ గ్యాప్ లోనే 80 మంది చిక్కుకున్నారని తెలుస్తోంది. అందులో చిక్కుకున్న వారిని రెస్క్యూ బృందాలు పిలుస్తున్నాయి. అయినప్పటికీ వారి నుంచి ప్రతిస్పందన లేదు. మరోవైపు రెస్క్యూ బృందాలకు టన్నెల్ బోరింగ్ మిషన్ వెనుక భాగం కనిపించినట్టు తెలుస్తోంది. అయితే సొరంగం పైకప్పు కూడడం వల్ల టన్నెల్ బోరింగ్ మిషన్ మట్టిలో పూడుకు పోయింది. అయితే చిక్కుకున్న 8 మందిలో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టీబీఎం ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. సహాయక చర్యలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పి వైభవ్ గైక్వాడ్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.ాఞఃఅ సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించడానికి తెలంగాణ ప్రభుత్వం ర్యాట్ హోల్స్ మైనర్స్ ను రంగంలోకి దించింది.. వారు ఆదివారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ బృందంలో ఆరుగురు మైనర్లు ఉన్నారు. కొద్దిసేపటి క్రితమే వారు సొరంగం వద్దకు చేరుకున్నారు. 2023లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సిల్కియారా సొరంగంలో 41 మంది కార్మికులు చిక్కుకున్నారు. 17 రోజుల వరకు ప్రయత్నించినప్పటికీ వారిని అధికారులు బయటికి తీసుకురాలేకపోయారు. చివరికి ర్యాట్ హోల్ మైనర్లు రంగంలోకి దిగి.. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. యంత్రాల సహాయంతో అనుబంధ సొరంగాలు తవ్వారు. ఆ తర్వాత వారిని ఒక రోజులోనే బయటకు తీసుకొచ్చారు. ఇప్పుడు ఎస్ ఎల్ బీ సీ సొరంగంలో చిక్కుపోయిన వారిని కూడా ర్యాట్ హోల్ మైనర్స్ అదేవిధంగా బయటికి తీసుకొస్తారని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇతర సహాయక బృందాలతో కలిసి ర్యాట్ హోల్ మైనర్స్ రెస్క్యూ ఆపరేషన్ చేపడతారని తెలుస్తోంది.

# వారి నిర్లక్ష్యమే- వీరికి శాపం

**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం ప్రాజెక్టును ఆనుకుని నిర్మిస్తున్న ఎస్ ఎల్ బీసీ టన్నెల్ . టన్నెల్‌లో చిక్కుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన 8 మంది కార్మికులు క్షేమంగా బయటపడతారా, లేదా ఇదే ఉత్కంఠత సర్వత్రా నెలకొంది. అయితే ఈ ప్రమాదం ఏదో కాకతాళియంగా జరిగింది కాదు. ప్రకృతి ప్రకోపమో కాదు, కేవలం నిర్లక్ష్యం. ఎస్ ఎల్ బీసీ ని ఆది నుంచి వెంటాడుతున్న నిర్లక్ష్యం. ఇదే ఈరోజు ఎనిమిది మంది ప్రాణాలను డేంజర్‌లో నెట్టింది. వారు ప్రాణాలతో బతికిబట్టకట్టడమంటే సాధారణ విషయం కాదు. అందుకే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా ఇలా కేంద్ర, రాష్ట్ర బలగాలు, నిపుణులు గత మూడు రోజులుగా కార్మికులను ప్రాణాలతో టన్నెల్ నుంచి బయటకు తెచ్చిందుకు చేయని ప్రయత్నం లేదు. ఎప్పుడు ఆపరేషన్ సక్సెస్ అవుతుందో తెలియని అయోమయం ఓ వైపు, లోపల చిక్కుకున్న వారు క్షేమంగా ఉండాలని, తిరిగి ప్రాణాలతో తమ చెంతకు చేరాలని కుటుంబ సభ్యుల ప్రార్థనలు మరోవైపు, ఇలా దోమలపెంటలో ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. ఆదిలోనే హంసపాదు అన్నట్లు ఎస్ ఎల్ బీసీ శంకుస్థాన మొదలు నేటి వరకూ అన్ని అవాంతరాలే. అంచానలకు మించి అవరోధాలే ఎదురవుతూనే ఉన్నాయి. శ్రీశైలం ద్వారా 30 టిఎంసీల కృష్ణా నీటిని టన్నెల్ ద్వారా తరలించిన తెలంగాణలో 4లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు , హైదరాబాద్ కు త్రాగునీటి కష్టాలను తీర్చాలనే సంకల్పంతో 2004లో ఎస్ ఎల్ బీసీ శంకుస్థాన చేసి, పనులు ప్రారంభించారు. నాలుగేళ్లలో టెన్నెల్ తవ్వకం పూర్తి చేసి నీటిని టెన్నెల్ మార్గం ద్వారా ప్రధాన కాలువలు,అటు నుండి వ్యవసాయ భూములకు తరలించాలి. కాని నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిన ఎస్ ఎల్ బీసీ నేటికి రెండు దశాబ్ధాలు, ఏకంగా ఇరవై ఏళ్లు దాటినా నేటికీ పనులు ముందుకు సాగడం లేదు. అవాంతరాలే ఎదరువుతూనే ఉన్నాయి. తాజాగా టన్నెల్‌లో 14 కిలోమీటర్ వద్ద పైభాగం విరిగిపడటంతో అప్పటికే పనిలో ఉన్న 50 మంది కార్మికులు ప్రాణాలు అరచేతపట్టుకుని పరుగులు పెడుతూ మిగతావారు తప్పించుకుని బయటకు రాగా, 8 మంది ఇంకా లోపలే మృత్యువుతో పోరాడుతున్నారు.టన్నెల్ మార్గంలో గత కొద్ది నెలలుగా ముఖ్యంగా పైకప్పు భాగంలో లీకేజ్ జరుగుతోంది. ఆ లీకేజ్‌ని తాత్కాలికంగా కాంక్రీట్ వేసి ఆపే ప్రయత్నం చేశారు. కొంత వరకు లీకేజి ఆగినట్లు కనిపించినా, పూర్తిగా ఆగకపోవడంతో అమాంతం కూలే పరిస్థితి వచ్చిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు నాలుగేళ్ల క్రితం టన్నెల్‌లో పని చేసే బోరింగ్ మిషన్ పాడైతే దానిని రిపేరు చేయడానికి ఏకంగా నాలుగేళ్ల సమయం పట్టింది. ఆ తరువాత కొత్త బోరింగ్ మిషన్ అమర్చి కేవలం కిలోమీటర్లు తవ్వగానే అది కాస్తా చెడి పోయింది. ఆ తరువాత 2023 జనవరి నుంచి అనివార్య కారణాల వల్ల అవుట్ లెట్ పనులు ఆగిపోయాయి. మట్టి రాళ్లు అడ్డుగా పడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. టన్నెల్ బోరింగ్ మిషన్ మూడేళ్లుగా నీటిలో ఉండిపోయింది. ఇలా ఒకటేమిటి ఎస్ ఎల్ బీసీ ప్రారంభమైన నాటి నుంచి అన్ని అడ్డంకులే, అంతేకాదు అంచనా వ్యయం కూడా ఊహలకందని స్థాయిలో పెరిగిపోయింది. 2024లో 1925 కోట్ల రూపాయలున్న అంచనా వ్యయం ఇప్పుడు ఏకంగా 4637 కోట్లకు చేరుకుంది. ఎట్టకేలకు 2026 నాటికైనా పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తుంటే, ఇదిగో ఇలా ఊహించని పెను ఉపద్రవం మళ్లీ బ్రేక్ వేసింది. ఇలా సంకల్పం మంచిదైనా, మారుతున్న ప్రభుత్వాల నిర్లక్ష్యంఎస్ ఎల్ బీసీ పాలిట శాపంగా మారింది.

# ఏనుగుల దాడి ఘటన మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం

విజయవాడ అన్నమయ్య జిల్లాలో భక్తులపై ఏనుగుల దాడి ఘటనలో మృతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు.. క్షతగాత్రుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు.



# తృటిలో తప్పిన పెను ప్రమాదం..

మడకశిర సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలోని పావగడ రోడ్డు నందు గల పెట్రోల్ పంపు సమీపాన కర్ణాటక రాష్ట్రమైన బళ్లారి నుండి హిందూపురం కు లోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి లారీ మొత్తం డివైడర్ పైకి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో లారీ మొత్తం పూర్తిగా డామేజ్ జరిగినది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. మరిన్ని పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉంది.

# కేసీఆర్ వ్యాఖ్యాలు వెనక్కి తీసుకోవాలి

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి**మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి కందికంటి అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం ఉప్పల్ లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమి జతకట్టి తెలంగాణ కు వస్తాడు అని అంటూ తెలంగాణ ప్రజలను మరోసారి కేసీఆర్ మోసం చేసే ప్రయత్నం చేసి తెలంగాణ లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నాడు.దీన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు.తెలంగాణ సెంటిమెంట్ ను ఉపయోగించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా చేసిన ఘనత కేసీఆర్ ది అని ఎద్దేవా చేశారు.కుటుంబ పాలనతో వారి కుటుంబ సభ్యులు తెలంగాణ కు 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని అన్నారు.కేసీఆర్ ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు. కచ్చితంగా వచ్చే మున్సిపల్ ఎన్నికలలో,స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి డివిజన్ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రతి నాయకుడు

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాడుతా – టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్




**ప్రజాబలం ప్రతినిధి పెద్దపల్లి ప్రతినిధి:**గత 36 ఏళ్ళుగా ఉపాధ్యాయు ల సమస్యలపై పోరాడానని, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ప్రశ్నిస్తానని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాద్యాయులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో మన హక్కుల కోసం పోరాడుతున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ వసతి గృహ భవనాల నిర్మాణాలు, తదితర సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీ ఇచ్చారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ గెలుపుకు సంఘాలకు అతీతంగా ఉపాద్యాయులు ఓటేయాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం, నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పర్శరాములు గౌడ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాద్యాయులు కోల రాజమల్లు, విశ్రాంత ఎంఈఓ డానియల్, సీనియర్ విశ్రాంత ఉపాద్యాయులు దేవదానం, సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి,ని భారీ మెజార్టీతో గెలిపించండి...

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీతో గెలిపించాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, పట్టభద్రులకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ఒకటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎలక్షన్ లప్పుడు మాత్రమే తెలంగాణలో హడావిడి చేస్తుంది తప్ప పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏం లేదని అన్నారు. తెలంగాణలో బిజెపికి ఉనికి ఏమాత్రం లేదని ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి,కి పట్టభద్రులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పుల్లూరి స్వప్న-సదానందం పట్టభద్రులను కోరారు.

# పోలీసు వాహనం బోల్తా.. నలుగురికి గాయాలు



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** పటాన్చెరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 3 వద్ద పోలీసు వాహనం బోల్తా పడింది. పోలీస్ వాహనంలో ఉన్న నలుగురు సిబ్బందికి తీవ్ర గాయాలు అయ్యాయి. టైరు బ్లాస్ట్ కావడంతో వాహనం బోల్తా పడింది. వాహనం సైబరాబాద్ కమిషనరేట్ చెందింది. సైబరాబాద్ కమిషనరేట్ నుండి సంగారెడ్డి జైలుకు వెళ్తుండగా ఘటన జరిగింది.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామి కనువిందు

తిరుపతి, 2025 ఫిబ్రవరి 25తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన మంగళవారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వరస్వామి వారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.

అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు.



# మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం పై ధ్వజం

**ఉద్యమకారులను కొనేస్తున్నారు**

**మద్యం లైసెన్స్ దారులు ఏమయ్యారు**

**పెసచట్టం గొంతు పిసికిన అధికారులు**

**ఏజెన్సీ చట్టాలు ఆదివాసులకు రక్షణ కవచాలకు తూట్లు పొడుస్తున్నారు ,కంగాల రమణ కుమారి**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రజాబలం ప్రతినిధి**భద్రాచలం కారు చీకట్లు కమ్ముకున్న మద్యం చీకటి వ్యాపారంపై మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సిండికేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆమె మండిపడ్డారు. ఏజెన్సీలో మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం చట్ట విరుద్ధమని తక్షణమే విరమించుకోవాలని ఆమె మద్యం సిండికేట్



మాఫియా ను హెచ్చరించారు. మద్యం టెండర్లు తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం మద్యం టెండర్లు లైసెన్సును పొందిన ఆదివాసి వ్యాపారులు మద్యం నిర్వహించట్లేదని గిరిజనేతర అగ్రవర్ణ ఆధిపత్య కులాలు చట్టాన్ని ఉల్లంఘించి మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నదనీ ఇది సరైన విధానం కాదని ఆమె హితవు పలికారు. చట్ట ఉల్లంఘన వలన బడుగు బలహీన వర్గాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆమె ఉద్ఘాటించారు. పెస చట్టం ప్రకారం మద్యం వ్యాపారం గిరిజనులే చేయాలని గ్రామ సభ ఆమోదంతో మద్యం వ్యాపారం కొనసాగాలని అలా జరగకుండా ఆదివాసుల రక్షణ కవచం అయినా పీసా చట్టాన్ని తుంగలో తొక్కి తూట్లు పొడుస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సిండికేట్ దందా వలన చిన్నాచితక కుటుంబాలు వీధిన పడుతున్నాయని యువకులు తాగి బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని దానికి కారణం మద్యం సిండికేట్ వ్యాపారమేనని ఆమె తెలిపారు. విచ్చలవిడిగా మద్యాన్ని బెల్ట్ షాపులు గా చేసి ప్రభుత్వ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని ఆమె అన్నారు. మద్యం మాఫియాను అరికట్టాలని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఉద్యమకారులను డబ్బులు ఇచ్చి లొంగదీసుకుంటున్నారని ఆమె అన్నారు. అధికారుల అండదండలు రాజకీయ నాయకుల ప్రోత్బలం వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నాయని ఇప్పటికైనా మద్యం బెల్ట్ షాపులను రద్దుచేసి లైసెన్స్ దారులే మద్యం ప్రభుత్వ పాలసీకి అనుకూలంగా విక్రయించాలని బినామీల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మంత్రపురిలో ప్రసిద్ధిగాంచిన పంచ శివాలయాలు

**-శివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు**

**-దక్షిణ భారతదేశంలోనే పశ్చిమముఖంగా వెలిసిన ఏకైక శివలింగం**

**-మహిమాన్విత శివలింగానికి నిత్య పూజలు**



మంథనిమహా శివరాత్రి పర్వదినమున పురస్కరించుకొని మంథని పట్టణంలోని శివాలయాలను అందంగా అలంకరిస్తున్నారు. ఈనెల 26న మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన మంత్రపురి లోని శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ శీలేశ్వర – సిద్దేశ్వర, శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయాల్లో నిర్వహించబడే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పంచ ముఖాలు కలిగిన భోళా శంకరునికి మంత్రపురిలో ఐదు శివాలయాలు వందల సంవత్సరాలుగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ముఖ్యంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో పశ్చిమ ముఖంలో వెలసిన శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. కాశీ తర్వాత పశ్చిమ ముఖద్వారంగా వెలసిన ఏకైక శివ లింగంగా శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. శ్రీ భిక్షేశ్వర స్వామి భక్తులకు భిక్ష పెట్టేవాడుగా చెప్పబడుతుంది. గతంలో బోడగుడిగా పిలువబడే శ్రీ భిక్షేశ్వర దేవాలయానికి కీర్తిశేషులు మహావాది విస్సయ్య కుమారుడు నరసయ్య శిఖరాన్ని కట్టించారు. ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత సంతరించుకుంది. ఆలయ ముఖద్వారంలో ప్రవేశించగానే మొదట లింగ రూపంగా దక్షిణామూర్తి దర్శనమిస్తారు. అనంతరం భిక్షేశ్వర స్వామి, అన్నపూర్ణ అమ్మ వారు, నందీశ్వరుడు కొలువుతీరి ఉండడం విశేషం. గర్భగుడిలో ఎంతో పెద్దదిగా పశ్చిమ ముఖంగా శ్రీ భిక్షేశ్వర స్వామి కొలువు తీరి భక్తులకు దర్శనమిస్తుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వంటి ఎందరో ప్రముఖులు ఈ ఆలయంలోని శ్రీ భిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా చాగంటి తన అనేక ప్రవచనాల్లో ఈ ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ ఆలయాన్ని భక్తులు దర్శించుకుంటే వారి జన్మ సార్థకం అవుతుందని తెలిపారు. శివరాత్రి పర్వదినం రోజున అర్ధరాత్రి నిషిదళం పెట్టడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి "నిషి" దలాన్ని సమర్పిస్తుంటారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు నిషిదలాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. శివునికి పంచ ముఖాలు ఉన్నట్లు మంథనిలో కూడా పంచ శివాలయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ప్రతి సోమవారం ఈ ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిగ్గేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ శీలేశ్వర – శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయాల్లో నిత్యం పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే గోదావరి తీరంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయాల కూడా ఉన్నాయి. శివరాత్రి రోజున భక్తులు పూర్తిగా ఉపవాస దీక్ష ఆచరిస్తూ ఈ శివాలయాల్లోని స్వామివారికి నిషిదలాన్ని సమర్పిస్తూ పునీతులవుతారు.

# మాది ఇండియా టీం....కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

## 27న జరిగే మ్యాచ్ లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం

## సీఎం వస్తే...టీచర్లకు డీఏలు, జీపీఎఫ్ పైసలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ప్రకటిస్తారని భావించినం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు, నిరుద్యోగ భ్రతి, 2 లక్షల ఉద్యోగాలపై ప్రకటన చేస్తారని యువత ఆశించింది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్దమా? అని సవాల్ విసిరారు. తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు.

ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు. మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే?.

నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్దం. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది.కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా అని సవాల్ విసిరారు.

# ప్రత్యేక హోదా ఎక్కడ... జగన్



విజయవాడ, ఫిబ్రవరి 25, మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ అన్నారు.. అన్ని సీట్లు ఇచ్చి సీఎం చేస్తే ఎందుకు హోదా తేలేకపోయారని వైసీపీ సభ్యులను ఏపీ మంత్రి నారా లోకేష్ నిలదీశారు. అయిదేళ్లు కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకు మద్దతు తెలుపుతూ ఓటేయడాన్ని ప్రశ్నించారు. నష్టపోయిన ఏపీని గాడిన పెట్టేందుకు ఏపీలో టీడీపీ, జనసేన రెండూ కలిసి ఎన్డీయేకు మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని ముందుగానే చెప్పాం. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ఏపీకి రూ.13 వేల కోట్లు తీసుకొచ్చాం. దాంతోపాటు రాజధాని అమరావతి, పోలవరానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని స్పష్టం చేశారు. ఏపీ ప్రజల గుండె చప్పుడు అయిన విశాఖ ఉక్కు కార్మాగారాన్ని కాపాడుకోవడంతో పాటు విశాఖ రైల్వే జోన్ సాధించామని నారా లోకేష్ స్పష్టం చేశారు.అమరావతి: దళితులకు గుండు కొట్టించిన వాళ్ళు ఎవరు, డోర్ డెలివరీలు చేసింది ఎవరో అందరికీ తెలుసునంటూ ఏపీ మంత్రి నారా లోకేష్ వైసీపీ సభ్యులపై మండిపడ్డారు. దళితులపై దమనకాండ చేసి, వారి గురించి మీరా మాట్లాడేది? అంటూ నిప్పులు చెరిగారు. అనవసర రాద్ధాంతం చేయొద్దని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని వైసీపీ సభ్యులకు నారా లోకేష్ సూచించారు. గవర్నర్ స్పీచ్ నాలుగో పేజీ వివరాలు చదివి వినిపించేందుకు లోకేష్ ప్రయత్నించగా.. అడ్డుకునేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ఇంగ్లీష్ మీడియం కావాలన్నారు, ఇంగ్లీషులో చెబితే ఎందుకు అల్లరి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి 6.5 లక్షల పెట్టుబడులతో, 4 లక్షల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని లోకేష్ పేర్కొన్నారు.గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభలలో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో శాసన మండలిలో కూటమి సభ్యులు, వైసీపీ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఏపీకి కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయని, ఆ పెట్టుబడులతో 4 లక్షల మంది ఉద్యోగాలు వచ్చాయని ముందే ఎలా చెబుతారని మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రసంగంలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని ప్రభుత్వానికి బొత్స సూచించారు. అయితే గవర్నర్ స్పీచ్ కాపీ ఇవ్వాలని మండలి ఛైర్మన్ మోషేను రాజు కోరగా, మంత్రి అనిత వెళ్లి ఇచ్చారు. పరిశ్రమల ద్వారా పెట్టుబడులు వస్తాయని, తద్వారా ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పామని నారా లోకేష్ బదులిచ్చారు.

# ఔను తోడళ్లులు కలిసారు...
# చంద్రబాబు ఇంటికి దగ్గుబాటి

విజయవాడ, ఫిబ్రవరి 25, ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు భేటీ అయ్యారు. సుదీర్ఘకాలం తర్వాత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన తోడల్లుడు చంద్రబాబు ఉండవల్లి నివాసానికి వెళ్లి సోమవారం వెళ్లారు. తాను రచించిన 'ఆది నుంచి నేటి వరకు' అనే ప్రపంచ చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని సీఎం చంద్రబాబును తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆహ్వానించారు. రాజకీయ భేటీ కాదని, కేవలం పుస్తకావిష్కరణకు సంబంధించి చంద్రబాబును కలిసినట్లు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు ప్రముఖులను ఈ పుస్తకావిష్కరణ కార్యాక్రమానికి దగ్గుబాటి ఆహ్వానించారు.దగ్గుబాటి వెంకటేశ్వరావు సతీమణి దగ్గుబాటి పురందేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వంలో ఆమె భాగస్వామిగా ఉన్నారు. పలు కార్యక్రమాలలో చంద్రబాబు, పురంధేశ్వరి కలిసి పాల్గొన్నారు. కుటుంబానికి సంబంధించిన కొన్ని ఫంక్షన్లలో చంద్రబాబు, వెంకటేశ్వరరావు కలిశారు. కానీ దాదాపు ముప్పై ఏళ్ల తరువాత చంద్రబాబు నివాసానికి వెంకటేశ్వరావు వెళ్లడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం దగ్గుబాటి పాలిటిక్స్ లో అంతగా యాక్టివ్‌గా లేరు. ఎన్నికలకు ముందు తనయుడితో కలిసి వైసీపీలో చేరడం తెలిసిందే. కుమారుడు దగ్గుబాటి చెంచురామ్ కు ఎమ్మెల్యే సీటు కోసం గట్టిగానే ప్రయత్నించారని అప్పట్లో ప్రచారం జరిగింది.

1995 ఎపిసోడ్ తరువాత కొన్నాళ్లకు పెరిగిన దూరం..

తోడల్లుళ్ళు చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరావుల మధ్య 1995 ఎపిసోడ్ తరువాత కాస్త పెరిగినట్లు సన్నిహితులు చెబుతుంటారు. పార్టీ, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం తాను మామ ఎన్టీఆర్ నుంచి అధికారం సొంతం చేసుకోవాల్సి వచ్చిందని.. దానిపై నందమూరి కుటుంబంతో ముందుగానే చర్చించినట్లు కొన్ని నెలల కిందట బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న కార్యక్రమంలో చంద్రబాబు తెలిపారు. కానీ లక్ష్మి పార్వతి అతిజోక్యంతో అసంతృప్తిగా ఉన్న టీడీపీ ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టి చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారని తెలిసిందే. వైస్ రాయ్ హోటల్ ఘటన, అనంతరం ఎన్టీఆర్ ను గద్దె దింపిన ఎపిసోడ్ తరువాత చంద్రబాబు.. తనకు మద్దతు తెలిపిన హరికృష్ణను, వెంకటేశ్వరావును దూరం పెట్టినట్లు విమర్శలు సైతం ఉన్నాయి. దాంతో ఇన్నేళ్లుగా చంద్రబాబు నివాసానికి వెంకటేశ్వరావు వెళ్లలేదని సమాచారం. మరోవైపు దగ్గుబాటి సైతం క్రమంగా యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమవుతూ వచ్చారు. దాదాపు 30 ఏళ్ల తరువాత తన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించేందుకు చంద్రబాబు నివాసానికి దగ్గుబాటి వెళ్లడం హాట్ టాపిక్ అవుతోంది.

# మేడిగడ్డ వ్యవహారం..కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరఫు అడ్వకేట్. అయితే కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా, పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

అసలేం జరిగింది:

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే, ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## అన్నమయ్య జిల్లాల్లో ఏనుగుల దాడి

కడప, ఫిబ్రవరి 25 అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఏనుగుల గుంపు చేసిన దాడిలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఓబులవారిపల్లె మండలం గుండాల కోన అటవీ ప్రాంతంలో భక్తులపై ఏనుగులు ఒక్కసారిగా దాడి చేశాయి. సోమవారం రాత్రి 14మంది గుండాలకోనకు అటవీ మార్గంలో కొందరు భక్తులు కాలినడకన వెళ్తున్నారు. ఈ క్రమంలో ఏనుగుల గుంపు భక్తులపై దాడి చేయడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శివరాత్రిని పురస్కరించుకుని వై కోటకు చెందిన భక్తులు శేషాచలం అడవులలో గుండా తలకోనకు కాలి నడకన వెళ్తున్నారు. ఈ క్రమంలో ఏనుగులు ఒక్కసారిగా భక్తుల మీదకు దూసుకొచ్చి దాడి చేశాయి. గట్టిగా కేకలు వేస్తూ భక్తులు పారిపోయేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ముగ్గురు భక్తులు చంగల్ రాయుడు, తుపాకుల మణెమ్మ, దినేష్ ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను రైల్వేకోడూడు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన ఇద్దరిని తిరుపతి రుయాకు తరలించారు. ఏపీ ప్రభుత్వం కుంకీ ఏనుగులను రప్పించి ఏనుగుల దాడులు జరగకుండా చూసేందుకు గతంలో నిర్ణయం తీసుకుంది.అన్నమయ్య జిల్లాలోని ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల గుంపు దాడిలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరికొందరు గాయపడిన ఘటనపై ఆయన విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఆయన ప్రకటించారు.

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం?

అన్నమయ్య జిల్లా గుండాల కోనలో ఏనుగుల తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా అధికారులను వివరాలు ఆరా తీశారు. ఏనుగుల దాడిలో చనిపోయిన వారి ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని ఆదేశించారు

# మీ ఓటు ఎవరికి వేస్తారు...
# బీఆర్ఎస్ నేతలకు రేవంత్ ప్రశ్న

**అదిలాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో (మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావు, కవిత ఏ పార్టీకి ఓటేస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మంచిర్యాలలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేరన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేయమని చెబుతున్నారని, అసలు బీఆర్ఎస్ ఏ పార్టీకి మద్దతు ఇస్తుందో చెప్పాలని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ రహస్య ఎజెండా ఏంటనీ, వీళ్ల కుట్రలు సమాజం గమనించాలని పట్టభద్రులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎలా గెలిచిందని, బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి పడలేదా అని సీఎం ప్రశ్నించారు. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు కేంద్రం నుంచి తెచ్చింది ఏంటని, ఢిల్లీలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఏ ఒప్పందం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని, కానీ అమలు చేయలేక చేతులు ఎత్తేశారన్నారు. తెలంగాణకు మాత్రం మోదీ రెండు ఉద్యోగాలు ఇచ్చారని స్పష్టం చేశారు. అందులో ఒకటి బండి సంజయ్ కి, రెండోది కిషన్ రెడ్డికి ఇచ్చారని అవి కేంద్ర మంత్రి పదవులంటూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల తీరుపై పట్ట భద్రులు ఓ సారి బాగా ఆలోచించాలి. మీకు అండగా ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూటుకూరి తెలంగాణ ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో లేని బీఆర్ఎస్ పార్టీ నేతలు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కవితలు ఏ పట్టభద్రుల అభ్యర్థికి తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వాళ్లు బీజేపీకే ఓటు వేసే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారు. 11 వేల మంది టీచర్లు నియమాలు చెప్పంటింది కాంగ్రెస్ కాదా.. 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం.. నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రానికి 2 కోట్ల బకాయి ఉన్నారు. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ స్పోర్ట్ యూనివర్సిటీ 2028 లో తెలంగాణ లో గోల్డ్ మెడల్ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఉంది. నరేందర్ రెడ్డిని గెలిస్తే ఆదిలాబాద్ లో యునివర్సిటీకి అన్ని ఏర్పాట్లు చెస్తారు. రైతు రుణమాఫీ చేశాం, రైతు భరోసా ఇచ్చాం.. నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి.. రైతులను అందుకున్న ప్రభుత్వం మాదని అన్నారు.

ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. కోటి మంది ఆడబిడ్డల్ని కోటీశ్వరులు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ సర్కారు చేసిన అప్పులకు ఇంతవరకు 75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం.. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నది బిఆర్ఎస్, బిజేపీ పార్టీలు కాదా అని ప్రశ్నించారు. మీరు 10 ఏళ్లలో కులగణన ఎందుకు చేయలేదు, మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా, బలహీన వర్గాల లెక్కలు తప్పయితే ఆధారాలతో చూపాలన్నారు.

ప్రధాని మోదీ, మందకృష్ణ మాదిగను కౌగిలించుకున్నారు. కానీ వర్గీకరణ చేయలేదనీ, మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. కనుక గ్రాడ్యుయేట్స్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడితే.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తం.. ఆదిలాబాద్ ను ప్రత్యేక జిల్లాగా అభివృద్ధి చేస్తామని రేవంత్ పేర్కొన్నారు.

# 8 ఏళ్ల తర్వాత ప్రెగ్నెంట్... ముగ్గురు పిల్లలతో బంపర్

**మెదక్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25,** అమ్మా అనే పిలుపుతో ఆడజన్మ సార్ధకం అని భావిస్తుంది. మాతృత్వం అనేది స్త్రీకి పెద్దవరం. అమ్మా అనే పులుపుతో స్త్రీ మూర్తికి గౌరవం దక్కుతుంది. దంపతులు తల్లిదండ్రులు అయ్యే రోజు కోసం ఎంతో ఇష్టంగా ఎదురు చూస్తుంటారు. అయితే తాజాగా సంతానం కోసం ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న ఈ దంపతులకు బంపర్ ఆఫ్ తగిలింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ఒకేసారి ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులు అయ్యారు. ఈ అరుదైన ఘటన సంగారెడ్డి జిల్లా గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని అడవి మసీదు గ్రామానికి చెందిన నాగరత్న, నర్సింహులకు ఎనిమిది ఏళ్ల క్రితం వివాహం అయింది. పెళ్లై ఇన్నేళ్లవుతున్నప్పటికీ వారికి పిల్లలు లేకపోవడంతో వివిధ ఆసుపత్రులలో చూపించుకున్నారు. అయిన సంతానం లేకపోవడంతో వారు తీవ్ర మనోవేదన చెందారు.అయితే నాగరత్నం, నర్సింహులు ఐవీఎఫ్ విధానం ద్వారా పిల్లలు పుడతారని తెలుసుకుని ఓ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. కొన్ని నెలల క్రితం నాగరత్నం గర్భం దాల్చింది. అనంతరం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో వైద్య సహాయం పొందారు. అప్పటి నుంచి వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ.. ఆరోగ్య పరీక్షలు చేయించుంకుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పండంటి ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది. డాక్టర్లు ఆమెకు ఆపరేషన్ చేసి చికిత్స అందించారు. నాగరత్నంకు ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల పుట్టిందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, వారి కుటుంబంలో ఆనందానికి హద్దులే లేవు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరిటెండెడ్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. గద్వేల్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. నాగరత్నం, నర్సింహులకు పెళ్లై ఎనిమిదేళ్లకు సంతానం కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాగా ముగ్గురు శిశువులు, తల్లి ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు.

# పటాన్ చేరు ఏరియా ఆస్పత్రి అవినీతిమయం
# ఆహారం సరిగ్గా ఇవ్వడం లేదని బాలింతల నిరసన

**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**జిల్లా పటాన్ చేరు వంద పడకల ఏరియా ఆస్పత్రిలో మెటర్నేటి వార్డ్ బాలింతలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్రవేటు ఆస్పత్రికి లో చేరడానికి డబ్బులేక ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే ఆస్పత్రి అవినీతిమయంగా ఉందని కాన్పుకు అక్షరాలా ఏడు వేల రూపాయలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాన్ కు డబ్బులు అడిగారు. పుట్టిన పిల్లాడిని చూపించి అయిదు వందలు అడిగి తీసుకొన్నారు. సెలెన్ బాటిల్ పెడితే రెండు వందల తీసుకొన్నారు. ఇలా వందల రూపాయలు దోచుకొంటున్నారని బాలింతలు ఆవేదన వ్యక్తంచేశారు.

ఆహారం సైతం సరియైన సమయానికి ఇవ్వడం లేదని ఉదయం ఇవ్వాల్సిన టిఫిన్ 11 గంటలకు ఇస్తున్నారని భోజనంలో పురుగులు ఉండడం తో పాటు అన్నం సరిగా ఉడికి ఉడకనిది ఇస్తున్నారని అన్నారు. గుడ్లు సైతం మురిగి పోయినవి నీసు వాసనతో ఉన్నవి ఇస్తున్నారని ఆస్పత్రి సిబ్బంది ముందు నిరసన వ్యక్తం చేశారు. బాలింతలకు మద్దతుగా పటాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై స్పందించిన ఆస్పత్రి సూపరెండేంట్ శ్రీనివాస్ రెడ్డి విచారణ చేపట్టి తగిన చర్యలు చేపడతామని వెల్లడించారు. అనంతరం మాట్లాడుతూ ఫుడ్ కాంట్రాక్టర్ ను పిలిపించి తమ సిబ్బందిని సస్పెండ్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. శానిటేషన్ విభాగంలో అనేక ఫిర్యాదులు అందాయని వెంటనే విచారణ చేసి చర్యలు చేపడుతామన్నారు.

# హుస్నాబాద్ లో కలెక్టర్ మను చౌదరి పర్యటన



**హుస్నాబాద్ప్రజాబలం ప్రతినిధి** జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి హుస్నాబాద్ పట్టణంలో పర్యటించారు. హుస్నాబాద్ పట్టణ ఎంట్రన్స్ లో హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించారు. రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మరియు నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.

తరువాత ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ మరియు ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మరియు తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

# గోపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతుంది ప్రొఫెసర్ కోదండరాం




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం)** తెలంగాణ జన సమితి తరపున వ్యక్తిగతంగా కూడా వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గము నుంచి పన్నాల గోపాల్ రెడ్డి కి పూర్తి మద్దతు తెలియజేస్తున్నాను గోపాల్ రెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా టీచర్స్ ఉద్యమ%శీ% లో క్రియాశీలకంగా పని చేస్తున్నాడు అనేక టీచర్ల సమస్యలను చాలా బలంగా లేవనెత్తి ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చాడు అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిచి రాగలిగితే ఉపాధ్యాయ వర్గానికి ప్రజలకు న్యాయం చేకూర్చగలడు ఈ గెలుపు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతుంది ఉపాధ్యాయులకు చెప్పవలసిన మరొక విషయం ఏందంటే వారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ%శీ%లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక సామాజిక సమస్యల మీద గట్టిగా నిలబడి ప్రజల తరపున గొంతు వినిపించారు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొనుటకు విద్యా పరిరక్షణ యాత్ర టీజేఎస్ పార్టీతో కలిసి కృష్ణా జలాల, గోదావరి జలాల పరిరక్షణ యాత్ర చేపట్టినారు. ఉద్యమ స్ఫూర్తి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి కౌన్సిల్లో ఉంటే మన ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చ గలడు ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడ గలడు సామాన్య రైతు కూలీ కుటుంబం నుండి వచ్చిన వాడు ఆయన వద్ద పైసలు లేవు కావచ్చు కానీ పైసలతో గెలిచిన వాళ్లు అందరూ కూడా మన కోసం నిజాయితీగా నిలబెడ తారని గ్యారెంటీ ఏమీ లేదు గత అనుభవం మన ముందు ఉంది కాబట్టి ఈ నేపథ్యంలో మనకోసం గట్టిగా నిలబడి పనిచేసే ఉపాధ్యాయ నాయకు న్ని ఎన్నుకుందాం అటు వంటి అభ్యర్థిని మన ప్రతినిధిగా ఇవాళ కౌన్సిల్కు పంపడానికి కూడా గోపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించ వలసినదిగా వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ ఆచార్య అధ్యాపక ఉపాధ్యాయులను కోరుతున్నాను ఎమ్మెల్సీఅభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకంగా దావతులు, మందు, మార్బలం ఓట్లు అమ్మడం కొనడం లాంటి విధానాలకు వ్యతిరేకంగా ,జాతి నిర్మాతలైన ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచడం మధ్య జరుగుతున్న ఎన్నికల పోటీ లో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వారిని ఎన్నుకోవాలని కోరుతున్నా%శీ% అందుకు నేను సరి అయిన అభ్యర్థిగా భావిస్తే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ రాధాకృష్ణ, ప్రభాకర్ పెద్దయ్య, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎస్సార్ శీలం తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్ లను పంపిణీ చేయాలి
### ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ
### ప్రతి 2 గంటలకు పోలింగ్ రిపోర్టు వివరాలను పంపాలి
### పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి-25 (ప్రజాబలం ప్రతినిధి)**శాసనమండలి ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
చందుర్తి, కోనరావు పేట మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ రాజేశ్వర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పోలింగ్ సజావుగా జరిపేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండాలని, సీసీ కెమెరాలు లేదా వెబ్ కాస్టింగ్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద
ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు.పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని,100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు.పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీజ్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, అన్నారు.చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు.అనంతరం కోనరావుపేట మండలం వెంకట్రావు పేట గ్రామంలోని ఇసుక రీచ్ ను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ తహసిల్దార్లు విజయ్ ప్రకాష్ రావు , మహేష్, సుజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట పురపాలక పరిధి పోతాయిపల్లిలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. శామీర్పేట పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మహంకాళి ఆలయం వద్ద తిగుళ్ల గోపాల్ అనే వ్యక్తి ఇంట్లో బిహార్కు చెందిన ముగ్గురు వ్యక్తులు అద్దెకు ఉంటున్నారు. సాయంత్రం వారు టీ కాచుకునే క్రమంలో.. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇంట్లో నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు.

# మార్చి 8 నుంచి పండితాపురంలో శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ జాతర

## కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం మార్చి నెల ఎనిమిదో తారీకు నుంచి 11 వ తారీకు వరకు కొమ్మి నేపల్లి- పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత తొమ్మిదవ రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమగునని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు శివాలయం ప్రాంగణంలో జాతరకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి- పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గొనమాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12 గంటలకు జరుగుతుందని, ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడ దాదాపు 50 వేల మందికి పైగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. గతంలో ఇక్కడ ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని, మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు. మార్చి 8 వ తారీకు స్వామివారి గుడికి తోరణాలంకరణ, 9వ తారీకు కళ్యాణం, పదవ తారీకు ఊరేగింపు కార్యక్రమం, 11 వ తారీకు పూర్ణాహుతి కార్యక్రమం , సందర్భానుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లి బాబు యాదవ్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల మల్లికార్జున రావు, పూజారి రామలింగేశ్వర శర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు జలగం శ్రీను శీలం పుల్లయ్య బండి లక్ష్మీ నర్సు,బండి ఉపేందర్,గుగులోత్ రవిబొమ్మగాని పిచ్చయ్య, తురక బిక్షం బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య శివరాత్రి చిన్నబాబు, దొడ్ల వెంకన్న, దరావత్ నాగరాజు, దాసరి గురేష్ అనంతల శ్రీను, చల్ల గోపి చిర్రా అచ్చయ్య కుంచపు కృష్ణ, బొమ్మ గాని శ్రీను చల్ల వీరన్న సూతగాని వీరన్న, వేముల వీరబాబు బత్తుల వీరబాబు బుర్ర రాజాలు, సురభి మంగయ్య, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్ ఉన్నాం ప్రభాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు



# కంటి వైద్య శిబిరం




**ముషీరారాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 24,**నారాయణగూడలోని హైదరాబాద్ బాప్టిస్టు ట్రస్ట్ పాఠశాలలో సోమవారం హైదరాబాద్, కంటి ఆసుపత్రి సిబ్బంది డా॥ ఎ.శ్రీరామ్ మరియు వారి బృందము ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 340 మంది విద్యార్థిని ,విద్యార్థులకు మరియు పాఠశాల సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహిచారు.ముఖ్య అతిధిగా రెవ జి.డెవిడ్ ప్రశాంత్,వైస్ఛైర్మెన్ హెచ్.బి.టీ, జీహెచ్.విజయ్కుమార్,కన్వీనర్ హెచ్.బి.టీ,శ్రీమతి ఎస్.యూ.ప్రణతికుమరి, ప్రిన్సిపల్ హెచ్.బి.టీ, స్కూల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 25:** 2025 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంలో భాగంగా ప్రజలలో, ముఖ్యంగా మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచెందుకు ఆర్బిఐ సూచనల మేరకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ 2కె వాక్ ను నిర్వహించారు. 2కె వాక్ ను జిల్లా అదనపు కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి థీమ్ "మహిళా శ్రేయస్సు" అని ఆర్థిక ప్రణాళిక, సూక్ష్మ పొదుపులు మరియు నష్ట తగ్గింపుపై దృష్టి సారించాలనేది ముఖ్యఉద్దేశ్యం.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా సంక్షేమాధికారి, బిసి వెల్ఫేర్అధికారి, ఎస్సీ వెల్ఫేర్అధికారి, డిఆర్డిఓ, ఎల్డిఎం, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాస్ పాటలకు పూజారుల బ్రేక్ డ్యాన్సులు

శ్రీకాకుళం జిల్లా మందసలో చారిత్రక శ్రీవాసుదేవ పెరుమాళ్ 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు రథయాత్ర నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భక్తి, భజనలకు బదులుగా మాస్ పాటలు పెట్టారు. వాటికి పూజారులు, అర్చకులు బ్రేక్ డ్యాన్సులు చేశారు. ఆలయంలో ఉండే పూజారులు ఈ డ్యాన్సులు చేశారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతోంది.

# ఎం.ఎల్.సి.పోలింగ్లో అర్హత గల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్లో రాష్ట్ర ప్రభుత్వ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం,పరిశ్రమలు,ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజున ప్రత్యేక ఆకస్మిక సెలవు వాడుకొనుటకు, ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు,అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసులుబాటు కల్పించడం జరుగుతుందని,ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని తెలిపారు.

# మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీశ్రజ్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 :** మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి వార్డులు,ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ...మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆరోగ్య మహిళా కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉ చితంగా ఇవ్వడం జరుగుతుందని,ఆరోగ్యం కొరకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, వైద్యులు,సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభకు పదును



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 25:** విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థులలో సృజనా త్మకశక్తి పెరుగుతుందని డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త ఉదయ్ కుమార్ అన్నారు. తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. సైన్స్, గణితం, పర్యావరణం, పరిసరాల విజ్ఞానానికి సంబంధించి విద్యార్థులు తయారు చేసిన నమోనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయ్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకో వాలన్నారు. ఏ అంశంలోనైనా ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయడం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకొనేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్లో దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థుల కృషి, పట్టుదలతో జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అంతరిక్షంలో ఉన్న గ్రహాల ద్వారా ఎలాంటి ఉపయోగాలు తెలుసుకునే విధంగా చేసిన నమూనాలు చూపరులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్, హై స్కూల్ ఆర్ అండ్ డి మనోహర్ రెడ్డి, మహేశ్వరి, మీనా, హై స్కూల్ కోఆర్డినేటర్ ఆజాద్, ఈ ఛాన్స్ కోఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నూర్, హై స్కూల్ ఏడి సురేష్, సరిత, ఏఓ మహేందర్, నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# యోగ పుత్ర ఛాంపియన్ కొంపెల్లి రమేష్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 25:** డ్రీమ్ యోగ ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన కొంపల్లి రమేష్ యోగపుత్ర ట్రోఫీతో పాటు పురుషుల చాంపియన్షిప్ సాధించారు. యోగ ఉపన్యాస్య నాలుగు విభాగాలలో మొదటి బహుమతులు సాధించారు రెండు నిమిషాల యోగాసన యోగ విన్యాస ప్రదర్శనలో యోగ పుత్ర అవార్డుతో పాటు ఛాంపియన్ ట్రోఫీని అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఆయన అభినందించారు.

# ఘనంగా ముగిసిన తెలంగాణ యోగ కప్-2025 పోటీలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, ఫిబ్రవరి 25:** డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీలు అట్టహాసంగా ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొని విజేతలైన పోటీదారులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరేణి జనరల్ మేనేజర్ దేవేందర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఇందులో పురుషుల విభాగం గ్రాండ్ ఛాంపియన్షిప్ ను కొంపెల్లి రమేష్ గారు,మహిళా విభాగం గ్రాండ్ ఛాంపియన్ షిప్ ను సోనియా బిస్వాస్ గారు దక్కించుకున్నారు. మరియు ఇతర విభాగాల్లో పాల్గొని విజేతలైన క్రీడాకారులకు అతిథులుగా విచ్చేసిన ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కనపర్తి రమేష్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బిఆరెస్ పట్టణ అధ్యక్షుడు జె. రవీందర్, కాంగ్రెస్ బిసి సెల్ నాయకుడు కొత్తపెల్లి రమేష్ బహుమతులు ప్రధానం చేశారు.

పురుషుల విభాగం విజేతలు

6-10 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి రిషి పటేల్, రెండవ బహుమతి ప్రణీత్, మూడో బహుమతి జయదేవులోయ ఆందుకున్నారు.

11-15 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి సుద్దాల శ్రీధర్, రెండవ బహుమతి రిషి వర్ధన్, మూడో బహుమతి సిహెచ్ కళ్యాణ్. అందుకున్నారు.

21-25 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి జి. మనోహర్, ఆందుకున్నారు.

41-45 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి డి హరిబాబు, రెండవ బహుమతి ఎస్ శ్రీనివాస్ అందుకున్నారు.

46-50 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి గంప అనిల్

51-55 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి బి వేణుగోపాల్, రెండవ బహుమతి బి సదానందం, మూడో బహుమతి మద్ది శంకర్. లు అందుకున్నారు.

56-60 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి కొంపెల్లి రమేష్, రెండవ బహుమతి బి మల్లేశం, మూడో బహుమతి ఎం దామోదర్ లు ఆందుకున్నారు.

61-65 సంవత్సరాల విభాగంలో మొదటి



బహుమతి ఏం రాజ కొమురయ్య, రెండవ బహుమతి పి రామ బ్రహ్మచారి, మూడో బహుమతి కనకయ్య లు అందుకున్నారు.

మహిళా విభాగం విజేతలు

11-15 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి మోక్ష శ్రీ, రెండవ బహుమతి తేజశ్రీ, మూడో బహుమతి కీర్తి సాహిత్య

16-20 విభాగంలో సంవత్సరాల కే వర్షిని, జి మానస, పి వేదశ్రీ

21-25 విభాగంలో సంవత్సరాల మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి పద్మ.

26-30 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి డి లత, రెండవ బహుమతి అద్వైత, మూడో బహుమతి స్రవంతి.

31-35 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి మామిడి రాధిక, రెండవ బహుమతి అర్చన, మూడవ బహుమతి కే స్వాతి.

36-40 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి డి రాజమణి.

41-45 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి కే పద్మ, రెండవ బహుమతి స్వర్ణలత, మూడవ బహుమతి పి గీత.

46-50 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి ఆదిలక్ష్మి, రెండవ బహుమతి ఊర్మిళ, మూడో బహుమతి కృష్ణవేణి, శ్రీదేవి.

51-55 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి జె సంపూర్ణ , రెండవ బహుమతి బి సుశీల, మూడో బహుమతి కే వినోద గార్లు విజేతలుగా నిలిచారు. అదేవిధంగా సూర్య నమస్కారాల్లో పాల్గొన్న 16 మంది విజేతలకు కూడా బహుమతులు ప్రధానం చేశారు.

అనంతరం అతిథులను యోగ మాస్టర్ , డ్రీమ్ యోగ సొసైటీ ఫౌండర్ ముల్కల్ల శంకర్ ని యోగ సభ్యులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్లు ,బర్ల సదానందం ,కొంపెల్లి రమేష్ , నిర్వాహకులు బడికల సంపత్ ,మద్ది శంకర్ ,లయోలా కుమార్ ,ఎగ్గేటి రాజేశ్వరరావు , పోలు సంపత్ ఎగ్గేటి రాజమౌళి ,డి.ఎస్.రావు, దామోదర్ , ముల్కల్ల సాయి, సిద్ధం సత్యం, బొంతు త్రిమూర్తి, పూసాల ఓదెలు, సాదుల సాంబయ్య మరియు యోగ అభ్యసకులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25** కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ ఉమ్మడి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీతో గెలిపించాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం పట్టపద్రులకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబడటంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ఒకటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను దరఖాస్తులు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎలక్షన్లప్పుడు మాత్రమే తెలంగాణలో హడావిడి చేస్తుంది తప్ప పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏం లేదని అన్నారు. తెలంగాణలో బిజెపికి ఉనికి ఏమాత్రం లేదని ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని పట్టభద్రులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పుల్లూరి స్వప్న-సదానందం పట్టభద్రులను కోరారు. రానున్న రోజుల్లో విద్యార్థులు పట్టబద్రులు రైతులు పేర్కొన్న సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణబ్ బాబు సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# ఉద్యమ నాయకులు వై అశోక్ కుమార్ ని గెలిపించండి

## ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకొండి. శాసనమండలి పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిది.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25** ఫిబ్రవరి 27వ తారీకు నాడు ఉపాధ్యాయ మిత్రులందరు ఆలోచించి ఓటు వేయవలసి ఉంటుందని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో పోటీ చేసే వ్యక్తులు ఈసారి కార్పొరేట్ మరియు రియల్ ఎస్టేట్ రంగాల నుండి రావడం బాధాకరమైన విషయమని ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకొని శాసనమండలి పంపించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉందని గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పైన పూర్తి అవగాహన కలిగిన వై. అశోక్ కుమార్ అనే నాకు మీ మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యల పైన గొంతు విప్పి మాట్లాడేందుకు అవకాశం కల్పించగలరని జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై అశోక్ కుమార్ తెలియజేశారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చి వారిని శాసనమండలి పంపేందుకు సంసిద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయులు అందరూ ఆలోచించి ఓటు వేయాలని బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కొమ్ము రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిలబడిన తిరుపతి టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, టి పి టి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోశయ్య, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పరశురాములు, టి పి టి ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు శ్రీ పూల రాజమౌళి, దేవానందం, సార్భద్రస్వామి, నేదురు కనకయ్య, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**జియాగూడ ఫిబ్రవరి 25(ప్రజాబలం)** భారత అభ్యుదయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలో వారు చదివి 26 వసంతాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో సిల్వర్ జూబ్లీ సమావేశంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఒకరినొకరు పాత రోజులు గుర్తు చేసుకుని సంతోషంతో భోజనం చేసి గడపడం జరిగింది భవిష్యత్తులో తోటి విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎత్తకుండా ఉండాలని ఉద్దేశంతో స్నేహం స్నేహితుల కోసం ఒకరి ఒకరు అండగా ఉంటామన్నారు పలువురు పూర్వ విద్యార్థులు ఆనాటి స్మృతులను గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి వారి నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయురాలు వై గిరిజాకుమారి, జె దేవేందర్,కే ఎన్ బాలాజీ, హెచ్ కిషన్ జి, శేఖర్ రెడ్డి, తుల్జానంద్, సాయి దేవి, జి చంద్రశేఖర్, జె అజయ్ కుమారి, పూర్వ విద్యార్థులు జి నరేందర్, పి రాకేష్, పి అశ్విన్, వి శివకుమార్,ఎస్ బీరప్ప, కే శ్రీధర్, వి ప్రమోద్ కుమార్, ఏం శివకుమార్, సి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలపై సబ్బని ప్రభావం

### - 20వేల మందితో వెంకట్ జూమ్ మీటింగ్

### - అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కార్యాచరణ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25**ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ జెన్ ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ప్రభావం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలంగా పడే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. వెంకట్ 20వేల మంది పట్టభద్రులతో జూమ్ మీటింగ్లో పలు విషయాలపై దిశా నిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, జిల్లాల పరిధిలోని పట్టభద్రులు పెద్ద ఎత్తున ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పాల్గొని సబ్బని వెంకట్ సందేశాన్ని తీసుకున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు నిరుద్యోగ సమస్యలపై పోరాడే సామర్థ్యము ఉండకపోవచ్చు అని, అసలు వారు సమస్యల పరిష్కారంపై పోరాడగలరా? నిరుద్యోగులకు సంబంధించిన నోటిఫికేషన్లు అభివృద్ధి తదితర విషయాలపై బలంగా నిలబలగలరా? అంశాలపై ప్రశ్నలు సంధించినట్టుగా సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్కు గంటల వ్యవధి ముందర అభ్యర్థులకు సబ్బని వెంకట్ టెన్షన్ కుట్టుకుందనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జరుగుతుండడం గమనార్హం. దీంతోపాటు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఎవరికి ఓటు వేయాలని విషయంలో.. సబ్బని వెంకట్ కోడ్ లాంగ్వేజ్ లో సందేశం పంపిస్తారా? ఒకవేళ పంపితే అది ఏ మేరకు ఎవరి పేరు ప్రభావితం చూపుతుంది? అనేది చర్చనీయాశంగా మారింది. నిరుద్యోగ సమస్యల మీద చిత్తశుద్ధితో పోరాడే వారికి మాత్రమే పట్టభద్రులు నిరుద్యోగులు మద్దతు తెలుపాలనే విధంగా సభని వెంకట్ చివరకు సందేశం ఇస్తారా అనే చర్చ కూడా జరుగుతూ ఉండడం ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టుగా.. రాజకీయ వర్గాల్లో టాప్ నడుస్తోంది. మొత్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూస రాజకీయానికి చెక్ పెట్టేలా సభను వెంకట్ వ్యూహం ఉంటుందనేది వారి అనుచరు ద్వారా తెలుస్తోంది.

## వైకాపా నేతలు లోకేష్ బెదిరిస్తున్నారు

### బొత్స సత్యన్నారాయణ

విజయవాడ గవర్నర్ ప్రసంగం సత్యదూరంగా ఉంది. 21 యూనివర్సిటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించారు. బలవంతంగా ప్రభుత్వం వీసీ లను రాజీనామా చేయించారని వైకాపా నేత, ఎమ్మెల్సీ బోత్య సత్యనారాయణ ఆరోపించారు. వీసీల రాజీనామా పై విచారణ జరిపించాలి. చేపలని పెంచి తినటం నేర్చుకోవాలి. గవర్నర్ ప్రశంగంలో క్లారిటీ లేదు. సందర్భం కాని అంశాలను లోకేష్ సభలో మాట్లాడుతున్నారు. వైసీపీ నేతలను బెదిరించే విధంగా లోకేష్ మాట్లాడుతున్నారు. గ్రూప్ 2 పరీక్షలలో అబ్యర్థులను మబ్యపెట్టింది ప్రభుత్వం. గత ప్రభుత్వం చేసిన విద్వంసం అంటూ గవర్నర్ ప్రసంగించడం కరెక్ట్ కాదని అన్నారు. పవన్ రాజికీయ అవగాహన లేదు. ఆవేశంతో మట్లాడారో లేక అర్థం కావటం లేదు. పవన్ కళ్యాణ్ అపోజిషన్ లో ఉంటానంటే మాకు అబ్యంతరం లేదు. మేము మా పదవులను కాపాడు కోవడానకి అసెంబ్లీకీ హాజరు కాలేదు. ఎటువంటి పరిస్థితితులు ఎదుర్కోటానికి అయినా మేము సిద్దంగా వున్నామని అన్నారు.

## గ్రామీణ రహదారి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష

### నాసిరకం పనులపై మండిపడ్డ మంత్రి



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి** మంత్రి సీతక్క మంగళవారం నాడు గ్రామీణ రహదారి పనులపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, ఈఎన్సీ కనక రత్నం తదితరులు హజరయ్యారు. కొన్ని చోట్ల సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదన్న వార్త కథనాలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. నాసిరకం పనుల పట్ల మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. నాసిరకం పనులు జరిగిన చోట బిల్లులు ఎలా చెల్లించారని ప్రశ్నలు కురిపించారు. క్వాలిటీ సర్టిఫికెట్లు ఎలా మంజూరు చేశారని మండిపడ్డారు. క్వాలిటీ కంట్రోల్ టీములను తక్షణం ఆయా ప్రాంతాలకు పంపాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామీణ రహదారుల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు. నాణ్యత లోపాలపై నివేదికలు తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్టర్లు, ఏ స్థాయిలో ఉన్న వదిలే ప్రసక్తి లేదు. నాసికం పనులు చేసిన చోట సస్పెన్షన్లు తప్పవని మంత్రి హెచ్చరించారు.

# బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ఫిబ్రవరి 25( కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణ కు చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు.నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని,దేవుడిని పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని,చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను ఆదుకుంటాం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి అధికారంలో కొనసాగడం జరుగుతుందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని,నీళ్లు,నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అప్పుడు అధికారంలోకి వచ్చిన బి.ఆర్ ఎస్ పార్టీ నిరుగ్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని, ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపల 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు.,ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగుతుందన్నారు.పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచించి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విప్ తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com